

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## జలదంకి మండలాన్ని దత్తతు తీసుకుంటా
## మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూళన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పథకంకు ఆకర్షితులై జలదంకి మండలాన్ని దత్తతు తీసుకొంటున్నట్లు కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో చేపడుతున్న నూతన మార్పులు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయనున్నట్లు తెలిపారు. నారా లోకేష్ విద్యార్థుల పట్ల చేపడుతున్న మార్పులకు అనుగుణగా నావంతుగా వంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జలదంకి మండలంల ఉన్న హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు సొంత నిధులతో 1000 సైకిళ్ళు పైగా పంపిణీ చేయనున్నటుల తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్స్ లేనందున మొదటగా బ్రాహ్మణక్రాక హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నటుల తెలిపారు. దీంత గ్రామీణ ప్రాంత విద్యార్థులకు టెక్నాలజీ పట్ల అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించవచ్చు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. యువత పట్ల సమగ్ర సర్వే చేయించి ప్రభుత్వ తోడ్పాడుతో స్కిల్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసి నిరుద్యోగయువతకు ఉపాధి అవాకాశాలను కల్పించేందుకు కృషి చేస్తా మని తెలిపారు. మహిళలకు కూడా సిల్క్ సెంటర్స్ ద్వారా కుట్టుమిషన్ కేంద్రాల ద్వారా టైలరింగ్ వృత్తిపట్ల నైపుణ్యతను పెంచేటట్లు శిక్షణ పొందేటట్లు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. దూర ప్రాతాల్లో విదేశాల్లో ఉన్న విద్యార్థులత వారి తల్లిదండ్రులకు ప్రస్తుత టెక్నాలజీ పటల నైపుణ్యత పెంచే విధంగా కంప్యూటర్ శిక్షణ సెంటర్స్‌నేర్పాటుచేస్తామని తెలిపారు. అతి త్వరలో జలదంకి మండలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,మార్చి3,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 1784క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 59.932టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి50, పెన్నా డెల్టా 500 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం98.002మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## గరుడ సేవలో ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** వింజమూరు పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన గరుడ సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పుణ్య కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని, వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి గరుడ వాహనంపై విరాజిల్లుతున్న స్వామివారి దర్శనం పొందుతూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర బ్రహ్మోత్సవాలు ఈ ప్రాంత ప్రజలకు శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆనందభరితమైన జీవితం గడపాలని, అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని మనసారా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో స్వామివారి ఆశీస్సులు పొందారు.

## జిల్లా గ్రంథాలయానికి మూడు లక్షల విలువ చేసే వస్తువులు
## అందించిన దాతలను అభినందించిన గ్రంథాలయ చైర్మన్



**నెల్లూరు , ఏప్రిల్ 3, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని రేబాలవారివీది నందు గల జిల్లా గ్రంథాలయం నందు శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మేకపాటి శాంతకుమారి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్షయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రంథాలయానికి వచ్చేటువంటి విద్యార్థులకు సహాయార్థం బుక్స్, రీడింగ్ చైర్స్ దాదాపు 3 లక్షల రూపాయలు విలువ చేసే వస్తువులను దాతలు అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ కార్యక్రమాన్ని తెలియజేస్తూ దాతలు పవన్ కుమార్‌రెడ్డి కృష్ణారెడ్డి అభినందనలు తెలియజేస్తూ అనంతరం వారిని చిరు సన్మానం కార్యక్రమాన్ని నిర్వ హించారు. గ్రంథాలయాలు భవిష్యత్తులో మరి ఎంతో ఉన్నత స్థానానికి అభివృద్ధి చెందాలని దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** క్రీడాకారులకు తొమ్మిది రోజుల పాటు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో రాయల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జీ.పీ.ఎల్ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రారంబించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ స్టేడియంలో ప్రహరీ గోడ, గ్యాలరీ వంటి అన్నీ వసతులు కల్పించామన్నారు. క్రీడాకారులు క్రీడలు ఆడేందుకు అన్నీ సౌకర్యాలు కల్పించేందుకు చొరవ తీసుకున్నామని తెలిపారు. ఆ జీ.పి.ఎల్ క్రికెట్ పోటీలను నిర్వాహకులు తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, పోలీసులు యువతకు అవగాహన కలిగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోట సునీల్ కుమార్, మునిగిరీష్, చంద్రనీల్, సాయి, శ్రీనివాస రాజు, వేగూరు రాజేంద్ర ప్రసాద్, నిర్వాహకులు మస్తాన్, ఎస్ఐలు మనోజ్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఒడా చైర్మన్ షేక్ రియాజ్‌ను సత్కరించిన దుగ్గిశెట్టి సుజయ్



**నెల్లూరు,ఏప్రిల్3 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్‌లోని జనసేన పార్టీ నగర కార్యాలయాన్ని శుక్రవారం జనసేన పార్టీ ఒంగోలు అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలెప్‌మెర్ అధారిటి (ఒడా) చైర్మన్ షేక్.రియాజ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయనను జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు శాలులవాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తమ ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే వచ్చిన రియాజ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే అత్యధికంగా ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన నాయకులను ఆయన అభినందించటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జిల్లాలో పార్టీ బలోపేతానికి చేయ్యాల్సిన పనులు, ప్రభుత్వ పథకాలను ప్రజ ల్లోకి తీసుకువెల్లడం, తదితర అంశాలను ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోలా విజ యలక్ష్మీ , ఆలియా, శనివారపు అజయ్‌బాబు, ఆముదాల సుమంత్, చిత్తూరు రాము, బిల్లఉదయ్‌కిరణ్, వెంకటరమణ, రామిశెట్టి సుజిత్, శ్రీనివాసులు నాయుడు, ప్రవీణ్‌యాదవ్, మంచికంటి శ్యామ్, ప్రభుసాయి, మణికంఠ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్‌ఫ్రైడే సందర్భంగా శిలువమార్గంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు,ఏప్రిల్3 ప్రభాతవార్త-విద్య** గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం నగరం లోని స్థానిక 51వ డివిజన్‌లోని కపాడిపాలెం సెయింట్ జోసెఫ్ కేథడ్రల్ చర్చ్‌ఆధ్వర్యంలో నిర్వహించిన శిలువమార్గం కార్యక్రమంలో వైకాపా నగర ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఏసు శిలువను మెశారు. అనంతరం చర్చ్ ఫాధర్ ఆశీర్వచనాలు అందించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు గుడ్‌ఫ్రైడే రోజు ఏసు ప్రజలందరి కోసం బాధలు బరించి, శరీరాన్ని ఒదిలారన్నారు. ఏసు త్యాగాన్ని మననం చేసుకుంటూ ఈ రోజు గుడ్‌ఫ్రైడేను జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు యేసు కీర్తలను ఆలపించారు.ఈ కార్యక్రమంలోనాయకులు సందీప్, కార్పోరేటర్ కాయల సాహిత్య, వైకాపానాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవతలు పాలించిన పుణ్యభూమి అమరావతి
## బుచ్చిలో టిడిపి నాయకుల భారీ ర్యాలీ





**బుచ్చి ఏప్రిల్ 3 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌కి శాశ్వత రాజధానిగా పార్లమెంట్ ఉభయసభలలో అమోదం లభించడం, చట్ట చేయడం హర్షించదగ్గ విషయమని పార్లమెంట్‌రీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య, టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, రూరల్ అద్యక్షులు బెజవాడ జగదీష్ పేర్కున్నారు. కోవూరు శాసనసభ్యురాలు ఆదేశానుసారం కూటమి నాయకులు పెద్దఎత్తున బుచ్చిలో ర్యాలీ చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 1 వ తేది ఆంధ్రరాష్ట్ర చరిత్ర సువర్ణాక్ష రాలతో లిఖించదగ్గరోజు అని అన్నారు.ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికిన రోజు అని వారు కొనియాడారు. కోట్లాది మంది ప్రజలు ఆకాంక్ష నెరవేరితే జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం దీనిని వ్యతిరేఖిస్తు " రాష్ట్రానికి మావిగన్ "అనే పేరు పెట్టాలని విద్దూరంగా మాట్లాడారని విమర్శించారు. అసలు ఆ పేరుకు అర్దం ఉందా అని వాళ్ళు ఎద్దేవ చేశారు. దేవతలు పాలించిన పుణ్యభూమి అమరావతి అని వారు కొనియాడారు. వైసిపి హయాంలో అమరావతికి భూములిచ్చిన రైతుల్ని జగన్‌మోహన్‌రెడ్డి రాక్షసత్వంగా ఇబ్బందుకు గురి చేశారని విమర్శించారు. ఆరైతులందరు నేడు సంతోషంగా ఉన్నారని,రాష్ట్ర ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని వారు పేర్కున్నారు. అనంతరం క్లష్టర్ ఇంచార్జి రామానాయుడు మాట్లాడుతు పార్లమెంట్ ఉభయ సభలలో బిల్లు ఆమోదం పొంది రేపు,మాపో రాష్ట్రపత్రి రాజముద్ర కూడా పడబోతుంటే జగన్‌మోహన్‌రెడ్డి ఇంకా లేనిపోని మాటలు మాట్లాడడం సబబుకాదని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంతి చంద్రబాబునాయుడు,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఎంతో కష్టపడి ఎంపిలతో మాట్లాడి రాజదానిని చేయడం ఆనందంగా ఉందని అన్నారు. అలాగే పార్లమెంట్ ఏంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అసెంబ్లీలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కూడా అమరావతి శాశ్వత రాజధాని కావాలని గళం ఇప్పడం జరిందని అన్నారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం జనసేన మండల పార్టీ అద్యక్షులు మాదవ్ మాట్లాడుతు మా నాయకుడు పవన్ కళ్యాణ్ మొదటి నుండి అమరాతి రాజధాని కావాలని కోరడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌తో కలిసి మా నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దృష్టికి తీసుకొని వెల్లడం జరిగిందని అన్నారు. అమరావతి శాశ్వత రాజధాని కావడం తెలుగు ప్రజల విజయమని అన్నారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు మాట్లాడుతు ఆనాడు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమరావతి శంకుస్దాపనకు పవిత్రమైన మట్టి,గంగాజలం తీసుకొని వస్తే జగన్‌మోహన్‌రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడడాని గుర్తు చేశారు.నేడు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోం శాఖ మంత్రి అమీత్‌షా ఆంధ్రరాష్ట్రానికి అమరావతిని రాజధానిగా చేయడం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మూడు రాజధానులు,మూడు ముక్కలాట ఆడారని ఆయన విమర్శించారు. దేవతులు పరిపాలించిన పుణ్యభూమి అమరావతి అని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్టీమెంటరీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యానాయుడు, క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు ,టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు రూరల్ అద్యక్షులు బెజవాడ జగదీష్ ,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, నీటి సంఘం అద్యక్షులు బత్తల హరికృష్ణా, చిలకా బాలకుమార్, కౌన్సిలర్ రహమత్, మైనార్టీ నాయకులు పఠాన్ మహబూబాషా,దశరద్, రేబాల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మౌళి, సునీల్, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, పలువురు టిడిపినాయకులు,బిజెపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మహిళల పై దాడులు దుర్మార్గం: పూజిత



**నెల్లూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త-వైద్యం** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత మీడియా సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ జోనల్ మహిళా అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరి , వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద తోటపల్లి గూడూరు జెడ్పీటీసీ శేషమ్మ మనుబోలు ఎంపీపీ వజ్రమ్మ వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి రూరల్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ,సర్వేపల్లి మహిళా అధ్యక్షురాలు సంధ్య రాణి కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువు పట్టపగలే అందరూ చూస్తుండగా మహిళపై దాడి చేయడం దుర్మార్గం హోం మంత్రి మహిళ అయ్యుండి కూడా మహిళలపై దాడులు జరగడం దురదృష్టకరంమహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు, జరుగుతుంటే చంద్రబాబు,ప్రశ్నించే పవన్ కళ్యాణ్ ఎక్కడికి వెళ్లారుజనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తప్పు చేస్తే, పవన్ కళ్యాణ్ పూర్తి స్థాయిలో ఎందుకు చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నాడుచంద్రబాబు నాయుడు మహిళల రక్షణకు ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలిజగనన్న పాలనలో మహిళల వైపు చూడాలంటేనే భయపడే విధంగా చట్టాలు తీసుకొచ్చారు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒకచోట మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, జరుగుతూనే ఉన్నాయిరాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై స్వయంగా కూటమి నేతలే అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు రైల్వే కోడూరు కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కారణంగా బాధించబడ్డ మహిళకు నేటికి న్యాయం జరగలేదుఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఉదంతంపై నేటికి వాళ్ళ నాయకుడు పవన్ కళ్యాణ్ నోరు విప్పడం లేద కూటమి ప్రభుత్వం ఈ ఘటనపై విచారణ అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప చర్యలు తీసుకునే సాహసం చేయడం లేదు రాష్ట్రంలో ఒక మహిళ హోం మంత్రిగా ఉండి కూడా పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది బహిరంగంగా అరవ శ్రీధర్ ఆకృత్యాలకు గురైనట్లుగా ఆరోపిస్తున్న బాధిత మహిళపై దాడిచేయించడం ఎంత వరకు సమంజసం, ఈ సంఘటన పట్ల మహిళలు కూటమి ప్రభుత్వం పై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు బాధిత మహిళపై దాడి జరుగుతుంటే పోలీసులు, కూటమి ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు బాధిత మహిళ పిర్యాదులపై నేటికి న్యాయబద్ధ విచారణ జరగడం లేదు,అరవ శ్రీధర్ పై వేటు వేశాం, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనవద్దు అని ఇచ్చిన స్టేట్మెంట్ లు అన్ని వట్టి మాటలు అని తెలిపోయాయికూటమి పాలనలో తప్పు చేసిన వారిపై ఏ విధమైన శిక్షలు ఉండవు, బాధితులను మాత్రం పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తారు పోలీసుల కళ్ళ ముందే మహిళపై దాడి జరుగుతుంటే రక్షించాల్సిన పోలీసులు పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇవ్వాలని చెప్పడం చూస్తుంటే ఆంధ్ర రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా అనిపిస్తుంది పోలీస్ స్టేషన్ వేరు, పోలీసులు వేయరా? ఆ మహిళ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేస్తే, విచారిస్తున్నామంటూ పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిప్పుకుంటున్నారు అధికారంలోకి రాకముందు పవన్ కళ్యాణ్ మహిళలకు అన్యాయం చేస్తే ఉపేక్షించను అని ప్రగల్బాలు పలికి, ఇప్పుడు తన పార్టీకి చెందిన ఎమ్మెల్యే లు తప్పు చేస్తున్నా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నాడు అధికారం లేనప్పుడు మహిళల గురించి గొప్పగా మాట్లాడే కూటమి నేతలు అధికారంలోకి వచ్చాక కళ్ళున్నా చూడలేని స్థితిలో ఉన్నారు సత్తెనపల్లిలో ఇంట్లో ఉన్న ఒంటరి మహిళ మీద కత్తి చూపించి, దౌర్జన్యం చేసి, హింసించి అఘాయిత్యానికి పాల్పడ్డారుజగనన్న తీసుకొచ్చిన దిశా యాప్, దిశా చట్టాలు ఎటుపోయాయో, మహిళా పోలీసులు, ఎక్కడున్నారో తెలియని పరిస్థితి కూటమి ప్రభుత్వం మహిళలకు న్యాయం చేయకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి, వారి తరపున పోరాడుతాం

## ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు
## కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్ ఏప్రిల్ 3, ప్రభాతవార్త** ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటు న్నాము.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్ర వారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియో జకవర్గంలో నిర్విరామంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు తెలియ జేసిన సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నాం, పరిష్కారం అయ్యే ప్రతీ సమస్యను పరిష్కరిస్తాం .టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన వినతులలో ఇప్పటికే 27 కోట్లతో 240 అభివృద్ధి పనులకు ప్రారంభించడం జరిగింది. భవిష్యత్తులో కూడా ప్రజల వినతులను నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి పనులను చేస్తాం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్‌లు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జ్ రాపూరు శేఖర్, 23వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మేకల మధు, 28వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చెక్క సాయి సునీల్, టిడిపి నాయకులు గౌస్ , వనజా రెడ్డి, మేఘనాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపైన కొలువుదీరిన
## కోదండరాముడు



**బుచ్చి ఏప్రిల్ 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా కోదండరామస్వామి వారు అశ్వవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.స్వామి వారిని గజమాలలతో అలంకరించారు .గ్రామో త్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలనుఆలయ వ్యవస్దాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి, పర్యవేక్షించారు. కార్యక్రమంలో బెజవాడ నరేష్ చంద్రారెడ్డి, బెజవాడ శ్రీనాద్‌రెడ్డి పాల్గొన్నారు

## నృసింహుని సన్నిధిలో ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్ 3ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారిని శుక్రవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన కురుగోండ్ల రామకృష్ణకు ఆలయ అధికాలు, అర్చక స్వాములు పూర్ణకుం భంతో స్వాగతం పలికి శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వా మి వారికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజ నేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు ఆయనకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేసిస్వామి వారి తీర్ద ప్రసాదాలను ఆందజేశారు. ఈయన వెంట ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మాజీ పాలకమండలి సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్, కలువాయి మండల పార్టీ అధ్యక్షుడు చల్లా రఘురామి రెడ్డి, పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు, వివిద శాఖల అధికారులు వున్నారు.

## గుర్తించపోతే ఆరోగ్యం గుల్ల ..!
## కోటలో జోరుగా కల్తీ ఆహారం

**కోట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** కోట మండలంలో ఆహార కల్తీలు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. కల్తీల పట్ల ఏమాత్రం అజాగ్రతగా ఉన్నా.. ఆరోగ్యం గుల్లవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.డయేరియా,వాంతులు, కడుపునొప్పి,విరేచనాలు ,టైఫాయిడ్,హెపటైటీస్..ఎ,లాంటి వ్యాధులు వెంటనే చుట్టుముట్టడంతో పాటు ధీర్ఘకాలంలో అన్న వాహిక,పెద్దపేగు,పొట్ట తదదితర క్యాన్సర్లు దాడి చేస్తాయి.పెరుగు,అల్లం..వెల్లులి, పేస్టు కుళ్లిన కూరగాయాలు, పచ్చిళ్ళ,వలన ఇబ్బందులు ఎదురువుతున్నాయి. ఇలాంటి ఆహారం తినడం వల్ల కొన్ని సార్లు ప్రాణాపాయం సంభవించే పరిస్దితి ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**ఇలాంటి లక్షణాలు ఉంటే :** సాధారణంగా బయట తిన్న తర్వాత 24..48 గంటలలోపు లక్షణాలు బయట పడతాయి. పొట్టలో వికారం, వాంతుల, కడుపులో నొప్పి, అతిసారం, జ్వరం, కడుపు ఉబ్బరంగా అన్పించడం, తదితర లక్షణాలు కనిపిస్తాయి. వెంటనే ఆహార కల్తీగా అనుమానించి వైద్యులను సంప్రదించాలని ప్రభుత్వ వైద్యులు, డాక్టర్,డోమో ప్రియారావు చెప్పారు.కల్తీ ఆహారంలో ఇతర ప్రమాదకర బ్యాక్టీరియా ఉంటుంది. తిన్న నాలుగైదు రోజులగా తీవ్రమైన జ్వరం వాంతులు, కడుపులో నొప్పి ఉంటే టైఫాయిడ్‌గా అనుమానించి వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలి. ఆహారం తీసుకునేటప్పుడు వాసన, రుచిలో తేడా ఉంటే వెంటనే తినడం, నిలుపుదల చేసి కల్తీ జరిగినట్లు అనుమానం కలిగితే వెంటనే ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లాలి.

**ఈ జాగ్రత్తలు పాటించాలి: 1** ప్యాకింగ్ లేకుండా విక్రయించే ఆహార పదార్దాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.ప్యాకెట్‌పై ఫుడ్ కంట్రోల్ ఆధారిటీ నంబరు చూసుకోవాలి. తక్కువ ధరకు వస్తుందనే ఉద్దేశంతో ఎక్కడ పడితే అక్కడ కొనవద్దు. డబ్బాలో వచ్చి పోసే పాలు, ప్యాకింగ్ లేని పనీరు, నెయ్యితో జాగ్రత్తలు అవసరం.అల్లం,వెల్లుఇ పేస్టులో కుళ్లినవి, రంగును ఉపయోగిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లలో ఎలాంటి లేబుళ్లు లేని వాటిని కొనడం శ్రేయస్కరం కాదు,ఇంట్లో వండిన ఆహారమైనా వాసన,రుచిలో తేడా కన్పిస్తే ..వంట పధార్దాల్లో కల్తీ జరిగినట్లు గుర్తించాలి.ఆయా పదార్దాలను చెక్ చేసుకొని దూరంగా పెట్టాలి.

**అనుమానం ఉంటే పిర్యాదు చేయండి :** రెండు రోజుల క్రితం కోటలో ఓ ఎక్స్‌ట్రా మార్కెట్‌లో కూల్ డింక్‌లో పురుగులు ఉన్నయాని బాధితుడు పిర్యాదు చేయడంతో ఫుడ్ సేఫ్ట్ ఇన్స్‌పెక్టర్ మదేలేటి వచ్చి తనిఖీలు చేసి పలు పదార్దాలను శాంపిల్స్ తీసి ల్యాబ్‌లోకి పంపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి అనుమానాలు ఇస్తే తనుకు పిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

## గ్యాస్ సిలిండర్‌లను అధిక ధరలకు
## విక్రయిస్తే చర్యలు తప్పవు



**గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** గ్యాస్ సిలిండర్లు తగినంత నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని డీ.ఎస్.ఓ. లీలారాణి తెలిపారు. గూడూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, డెలివరీ బాయ్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు, పంపిణీపై సిబ్బందితో డీ.ఎస్.ఓ లీలారాణి మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ ల పై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఫిర్యాదులపై విచారణ చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా అవసరమైనప్పుడు మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అనంతరం గ్యాస్ గోడౌన్‌లను తనిఖీ చేసి, రికార్డ్ లను పరిశీలించారు. ఈ సమావేశంలో గూడూరు తహసీల్దార్ ఆర్వీ ప్రసాద్, డి.టి చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే

**చిల్లకూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** చిల్లకూరు మండలంలోని బూదనం సమీపంలో ఏర్పాటై ఉన్న ఎ5 హోటల్‌లో జాతీయ స్దాయిలో టెన్నీస్ పోటీలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు సింగిల్స్, డబుల్స్ పోటీల్లో తలపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరై విన్నర్స్, రన్నర్స్ జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్దాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా గూడూరుకు గుర్తింపు ఉంటుం దన్నారు. ఈ పోటీలు ఎ5 హోటల్ లో నిర్వ హించడం అభినందనీయమని తెలిపారు. క్రీడాకారులు ప్రతిభ కనపరిచి అంతర్జాతీయ స్దాయి పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.జాతీయ స్దాయిలో బద్రి




గిరి పోటీలు నిర్వహించడం సంతోషదాయకమని ఆయన వివరించారు. హోటల్ అధినేత బద్రి గిరి, సి.ఏ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేదగిరి వార్షిక బ్రహ్మోత్సవాల సమన్వయ కమిటీ సమీక్షా సమావేశం



**నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సమన్వయ కమిటీ సమీక్షా సమావేశం నెల్లూరు ఆర్డీవో ఎన్ఎస్ అనూష అధ్యక్షతన శనివారం ఉదయం 11గంటలకు స్వామివారి ఆలయ సన్నిధిలో(నరసింహ కొండపై) నిర్వహిస్తున్నట్లు దేవస్థాన ఈవో వేమూరి గోపి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గౌరవ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,వారి సోదరులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిదర్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, భక్తులు పాల్గొని తమ సలహాలు సూచనలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.

## ఉచిత విద్యుత్‌పై అవగాహన కార్యక్రమం



**నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్‌ను ఉపయోగించుకుని మరింత నాణ్యమైన చేనేత ఉత్పత్తులను తయారు చేసి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ మండలం ములుమూడి సౌత్ మోపూరు గ్రామాలలో శుక్రవారం ఆయన ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై చేనేత కుటుంబాలకు అవగాహన కల్పించారు. సౌత్ మోపూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులకు గుర్తింపు చేనేత కుటుబాల ఆదాయ సముపార్జన కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం హర్షించదగిన విషయం అన్నారు. చేనేత ఉత్పత్తులను అనేక ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లలో పెట్టి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పముజుల దశరథరామయ్య మాట్లాడుతూ విద్యుత్ ఉచిత పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు ప్రదీప్, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పముజుల హరి, గ్రామ చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## మేకపాటి స్వగృహంలో ఘనంగా అమరావతి వేడుకలు



**ఉదయగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంటు ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక నిర్ణయం అని మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతి కుమారి అన్నారు. మర్రిపాడులోని వారి స్వగృహంలో మన రాజధాని- మన అమరావతి ముగ్గువేసి దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని చేయడానికి సహకరించినటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కృషి చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబుకి, ముఖ్యంగా అమరావతి రైతులకు, వారి కృషికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల స్ఫూర్తితో రైతుల త్యాగంతో నిర్మితమవుతున్న ఈ రాజధాని శాశ్వతంగా నిలుస్తుంది అనడం సందేహం లేదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలియజేశారు.

## విద్యుత్ షార్ట్ సర్కుట్‌తో దుకాణం దగ్ధం



**గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** గూడూరు రెండో పట్టణ పరిధిలోని జి.ఎస్ రాయ లు సెంటర్ వద్ద ఉన్న నిత్యవసర వస్తువుల దుకాణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదానికి గురైన సంఘటన చోటుచేసుకుంది.గూడూరు అగ్ని మాపక అధికారి డివి. రమణయ్య వివరాల మేరకు గూడూరు రెండో పట్టణంలోని జి.ఎస్.రాయలు వద్ద సురేష్‌కి చెందిన నిత్యవ సర వస్తువుల దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి.దీనితో దుకాణం లోని పలు వస్తువులు మంటల్లో కాలిపోయాయన్నారు. సుమారు రెండు లక్షల మేరకు నష్టం వాటిల్లిందని తెలి పారు. స్థానికుల సమాచారం మేరకు అగ్ని మాపక సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలను ఆర్పి వేశారు.

## సిలువ మార్గంలో భక్తి ప్రవాహం



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండలంలో ఉన్న ఫాతిమా మాత పుణ్యక్షేత్రంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సహాయ గురువులు ఫాదర్ గుడిపల్లి దైవ సహా యం ఆదేశానుసారం గూడూరు నుండి కామాక్షి నగర్ ఫాతిమా మాత చర్చి వరకు సిలువ మార్గాన్ని నిర్వహించగా, భక్తులు సిలువ మోసుకుంటూ ప్రార్థనలు చేస్తూ ఆధ్యాత్మిక తపనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నేతలు, సోమిరెడ్డి అభిమానులు కమతం నాగేం ద్రబాబు, ఇంగిలాల విశ్వేశ్వర్ పాల్గొని సిలువ మోసి భక్తి భావాన్ని చాటారు. ఈ సందర్భంగా ఫాదర్ క్రీస్తు రమేష్ గుడ్ ఫ్రైడే మహత్యాన్ని వివరిస్తూ, యేసుక్రీస్తు మనుషుల పాపాల విమోచన కోసం తన ప్రాణాలను అర్పించిన త్యాగాన్ని స్మరించుకునే పవిత్ర దినమని తెలిపారు. ఉపవాసం, ప్రార్థనలు, సిలువ మార్గం ద్వారా క్రైస్తవులు ఆ త్యాగాన్ని హృదయపూర్వకంగా గుర్తు చేసుకుంటారని చెప్పారు. విచారణ గురువులు గుడిపల్లి దైవ సహాయం, క్రీస్తు రమేష్ తదితర ఫాదర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాంతి, సామరస్యానికి సంకేతంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తుల ప్రార్థనలు, సిలువ మార్గంలో ప్రతిధ్వనించిన జపాలు గ్రామాన్ని భక్తి మయంగా మార్చాయి.

## ప్రవేట్ బస్సులను తనిఖీ చేసిన పోలీస్, రవాణా అధికారులు



**అనుమసముద్రంపేట, ఏప్రిల్3, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట నుండి హైదరా బాద్‌కు వెళ్ళే ప్రవేటు బస్సులను శుక్రవారం పోలీస్, రవాణా, ఫైర్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్సులో ఉండాల్సిన సౌకర్యా లు బస్సు కండిషన్ తదితర వాటిని పరిశీలించి డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈసందర్బంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డియస్పీ సూచనలతో ఇటీవల మార్కాపురంలో జరిగిన బస్సు ఘటనను దృష్టిలో పెట్టుకొని ఈతనిఖీలు చేశామని బస్సు నిర్వాహకులు బస్సు కండిషన్ దృష్టిలో పెట్టుకొని బస్సులో ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండఏలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు పాటించని బస్సు యజమానులు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆర్‌టిఒ రాములు మాట్లాడుతూ రవాణా శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈ ఆకస్మిక తనిఖీ చేశామని, దూరప్రాంతాలకు వెళ్ళే బస్సుల్లో ఎలాంటి సౌకర్యాలు ఉండాలి ఏమేం ఉండాలని అనే వాటిని డ్రైవర్లకు సూచనలు చేశామని, అప్పుడప్పుడు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తుంటామని, బస్సుల్లో ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత బస్సు యజమానులు , డ్రైవర్లు, సూపర్‌వైజర్లపై ఉందన్నారు. అలా కాదని కండిషన్ లేని బస్సులు రోడ్డుపై తిప్పితే తనిఖీల్లో పట్టుబడితే అలాంటి బస్సులను సీజ్ చేసి యజమానులు, సిబ్బందిపై కేసు నమోదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఫైర్ అధికారి రమణయ్య, పేట ఎస్ఐ సైదులు, ఆయా శాఖల సిబ్బంది , బస్సు సూపర్‌వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## బోగోలులో పరిశుద్ధ శుక్రవారం వేడుకలు

**బిట్రగుంట ఏప్రిల్ 3 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో శుక్రవారం త్యాగాలకు ప్రతీక అయిన గుడ్ ఫ్రైడే అని క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకుని గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## 'పిడికిటి' త్వరగా కోలుకోవాలని ఆలయంలో ప్రత్యేకపూజలు



**ఆత్మకూరు, ఏప్రిల్3, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు గురువారం ప్రమాదంలో గాయపడగా త్వరగా కోలుకోవాలని స్థానిక స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు తన మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా మరో మోటార్‌సైకిల్ వేగంగా వచ్చి ఢీకొనడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వెంకటేశ్వర్లు నాయుడును స్థానిక హాస్పటల్లో ప్రాథమిక చికిత్స అనంతరం నెల్లూరులోని కిమ్స్ హాస్పటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉన్నందున చెన్నైకి తరించారు. ప్రమాదంలో గాయపడి చెన్నైలో చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లు త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ ఆత్మఊకరు పట్టణ టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆత్మకూరులోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉదయగిరి సుధాకర్, ఎస్సీ సెల్ టౌన్ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ ప్రవీణ్‌కుమార్, చింత సునీల్, బొగ్గవరపు మహేంద్ర, వెంకయ్య, నోసిన శ్యామ్, కర్ర నాగేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మైన్ ఆదేశాలతో వక్ఫ్‌బోర్డ్ ఆస్తులు స్వాధీనం

**అనుమసముద్రంపేట, ఏప్రిల్3, ప్రభాతవార్త:** రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మైన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు ఏఎస్‌పేట మండలంలోని హసనాపురం, శ్రీకొలను గ్రామాల్లో ఉన్న పీర్ల మాన్యం స్థలాన్ని రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ కార్యదర్శి , ఏఎస్‌పేట దర్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఇఒ షేక్ మొహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా వక్ఫ్‌బోర్డ్ అధికారి షేక్ ఖుదావన్ , జిల్లా వక్ఫ్‌బోర్డ్ అధికారి షేక్ అలీబాషా, ఇతర వక్ఫ్‌బోర్డ్ అధికారులు పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. సర్వే నెంబర్ 425, 426లో 11 ఎకరాల 50సెంట్లు స్థలాన్ని గుర్తించి వాటిని గత రెండు రోజుల నుండి జంగిల్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈస్థలాలు లీజుకు కావాల్సిన వారు ఏఎస్‌పేట దర్గా ఇఒ కార్యాలయంలో లీజుదారులు తమ వివరాలు ఆధార్‌కార్డుతో సంప్రదించాలని ఇఓ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాక్రాంతంలో ఉన్న వక్ఫ్‌బోర్డు ఆస్తులను చైర్మైన్ ఆదేశాల మేరకు గుర్తించి వాటిని పరిశీలించి స్వాధీనం చేసుకొని వక్ఫ్‌బోర్డు ఆస్తుల్లో చేరుస్తామన్నారు.

## మేలు జాతి లేగదూడల ప్రదర్శన



**మనుబోలు ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రైతులకు 70 శాతం సబ్సిడితో గడ్డి విత్తనాలను అందజేస్తామని జిల్లా వెటర్నరీ పాలీ క్లీనిక్ డిడి డాక్టర్ సోమయ్య అన్నారు. శుక్రవారం మడమనూరు గ్రామంలో లేగ దూడల అంధాల పోటీలన ఎనిర్వహించారు.ఆయన మాట్లాడారు .నేషనల్ లైవ్‌స్టాక్ మిష న్ ద్వారా కోటి రూపాయాలు వరకు గొర్రెలు పశువులు, కోళ్ళు పెంచుటకు లోన్లు అందజేస్తామన్నారు. అనంతరం టిడిపినాయకులు నూనె లక్ష్మయ్య మాట్లాడుతు రాష్ట్ర పశుగణాభివృద్ధి ఆద్వర్యంలో లేగ దూడల అందాల పోటీలను నిర్వహించామన్నారు. ఏడాది మడమ నూరు గ్రామంలో అందాల పోటీలు నిర్వహించడం శుభపరిణామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు కాలంలో పాడి పంటలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. వాటి అబివృద్ధి చేయడానికి కృషి చేస్తుందన్నారు. గ్రామంలో రైతులకు అవగాహన కల్పించి వారి అభివృద్ధికి చేయడానికి కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి వారి అభివృద్ధికి పాడు పడుతున్నారని అన్నారు. ఈ లేడ దూడల అందాల పోటీలలో 50 దూడలు పాల్గొనగా వాటిలో మొదటి బహుమతి బిరదవోలు విష్ణువ ర్ధన్‌రెడ్డి, మూడో బహు మతిని ద్వారకయ్య అందుకున్నారు. మిగతా వారికి ప్రోత్సహక బహుమతులు అంద జేశారు.ఏడి గురవా౦డ్డి సాగునీటి సంఘం అద్యక్షులు నూనె లక్ష్మయ్య యాదవ్, పశువైద్యాధికారి హర్షకు మార్, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత- ఐదు కోట్ల ఆంధ్రుల ఆశయాలకు గెలుపు



**ఉదయగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి సవరణలు చేస్తూ, అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా నిర్ధారిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఉదయగిరి తాలూకా కార్యదర్శి వీవీ రామమోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం రాష్ట చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన కొనియాడారు.ఆయన కీలక అంశాలను ప్రస్తావించారు. చారిత్రాత్మక మార్చి 29న రాష్ట్ర అసెంబ్లీ అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం ఒక విప్లవాత్మక అడుగు అని పేర్కొన్నారు. దానికి కొనసాగింపుగా ఏప్రిల్ 1,2 తేదీల్లో లోక్‌సభ, రాజ్యసభల్లో వెనువెంటనే ఆమోదం లభించడం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. అమరావతి అంటే కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాదు, అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం. అమరావతి అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. పేదరికం లేని నవ్యాంధ్ర నిర్మాణానికి, రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు ఇది ఒక బలమైన పునాది అని పి.రామిరెడ్డి అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయని, ఆంధ్రప్రదేశ్ మళ్ళీ తన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని అలాగే ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 1500 కోట్లు విడుదల చేయడం, 7000 కోట్లు బకాయిలు క్రింద చెల్లింపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం కావడం,ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలపై, రావాల్సిన బకాయిలపై నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర జేఏసీ చైర్మన్ కామ్రేడ్ అలపర్తి విద్యా సాగర్‌కి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణకి, రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## వేడుకగా సరస్వతీదేవి విగ్రహావిష్కరణ మహోత్సవం



**మర్రిపాడు, ఏప్రిల్3, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని చిలకపాడు ఉన్నతపాఠశాలలో మాజీ సర్పంచ్ సిద్ధంరెడ్డి రమాదేవి , చిలకపాడు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డిల ధాతృత్వంతో నిర్మించిన సరస్వతీదేవి మందిరం,సాంస్కృతిక కళావేదిక ప్రారంభోత్సవ మహోత్సవాన్ని శుక్రవారం ఎంతో ఘనంగా వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మారుతి కేశవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. అనంతరం సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో భాగంగా గాంధీజనసంఘం ఉన్నతపాఠశాల హిందీ ఉపాధ్యాయుడు మధు నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈకార్యక్రమంలో కంపసముద్రం ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, పొంగూరు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళికి ప్రేమను పరిచయం చేసిన ఏసు



**ఉదయగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** సమస్త ప్రజలందరి కోసం వారి బాధలను తన బాధలుగా స్వీకరించి సిలువ మోసి ప్రపంచ మానవాళికి ప్రేమను శాంతిని సేవను పరిచయం చేసిన యేసును స్మరించుకుంటూ శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల పరిధిలోని కృష్ణంపల్లి కల్వరి కొండపైకి ఉదయగిరిలోని లూర్థు మాత చర్చి సంబంధికులు సిలువను మోశారు. భక్తులకు శాంతి సందేశాన్ని గుడ్‌ఫ్రైడే ఆవశ్యకతను వివరించారు.

## మండలంలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం



**ఉదయగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలో 17 పంచాయతీలలో గురువారంతో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో పంచాయతీ ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో మోహన్‌రావు పేర్కొ న్నారు. గ్రామ పంచాయతీలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు నిధులు వినియోగాలు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. ప్రత్యేక అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. ఎండాకాలం తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అలాగే గ్రామాలలో పర్యవేక్షణ చేస్తూ అవసరమైన చోట సమావేశపరుస్తూ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## చేనేత రంగానికి ప్రభుత్వం వరం

### నేతన్నల మోములో దరహాసం,ఏపీఎస్పీడీసీఎల్ లో 41వేల మంది వినియోగదారులకు లబ్ధి,ప్రభుత్వ సబ్సిడీ యేటా రూ. 25.56 కోట్లు,ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి



**నెల్లూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి చేయూతనందిస్తోంది. అల్పాదాయంతో తమ జీవితాలను నెట్టుకొస్తున్న నేతన్నలకు సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వరాన్ని ప్రసాదించింది. ప్రభుత్వ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. దేశంలో వ్యవసాయం రంగం తర్వాత ఎక్కువగా ఆధారపడే రంగంగా చేనేత రంగం ప్రసిద్ధిగాంచింది. ఈ రంగంలో రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షలకు పైగా నేతన్నల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి.కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ యేడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలులోకి వచ్చింది. మగ్గంపై వస్త్రాలు నేసే నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాల నేతన్నలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేయడం జరుగుతుంది.సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి జిల్లాల్లో 29,075 హ్యాండ్ లూమ్స్ సర్వీసులు, 11,971 పవర్ లూమ్స్ సర్వీసులు ఉన్నాయి. మొత్తం మీద ఈ పథకం ద్వారా ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 41,046 మంది నేతన్నలు విద్యుత్ బిల్లుల కోసం యేడాదికి చెల్లించాల్సిన రూ. 25.56 కోట్లు మొత్తాన్ని సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది.సంస్థ పరిధిలో నేతన్నల విద్యుత్ సర్వీసులకు మెరుగైన సేవలందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ కృషి చేస్తోంది. నేతన్నల విద్యుత్ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోంది. మగ్గాలు, పవర్ లూమ్స్ ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ లోడ్ కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్ సర్వీసులకు కెపాసిటర్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు అనుగుణంగా నేతన్నల అభివృద్ధే లక్ష్యంగా ఏపీఎస్పీడీసీఎల్ కృషి చేస్తోంది.

## ఘనంగా గుడ్‌ఫ్రైడ్‌డే వేడుకలు



**సీతారామపురం మార్చి 3 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలో పలు చర్చలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గుడ్‌ఫ్రైడ్ వేడుకలకు 41 రోజులుగా క్రైస్తవ సోదరులు ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ఏసు ప్రభు వును స్మరిస్తు ప్రార్థన గీతాలు పాడారు.క్రీస్తు శిలువ వేసిన రోజును గుడ్‌ఫ్రైడే గా నిర్వహిస్తున్నట్లు పాస్టర్లు తెలిపారు. ఏసు క్రీస్తు మానవాళిపై చూపించిన ప్రేమ ఎంతో గొప్పదని విశ్వ మానవాళి శ్రేయస్సు కోసం క్రీస్తు తన ప్రాణాన్ని త్యాగం చేశారని తెలిపారు. శిలువలో ఏసు పలికిన ఏడు మాటలను పాస్టులు చదివి వినిపించారు.అధిక సంఖ్యలో క్రౌస్తవులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అనుమానితులకు పరీక్షలు నిర్వహించి వ్యాది నివారణకు సహకరించండి



**నెల్లూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** క్షయ వ్యాది నిర్మూలనపై ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ప్రైవేటు వైద్యులు సహకరించి వ్యాధి నివారణకు కృషి చేయాలని లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి ఎస్‌కే ఖాదర్ వలి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన నెల్లూరులోని రామచంద్రారెడ్డి ప్రజావైద్య శాలలో 100 రోజుల ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మార్చి 24వ తేదీన ప్రారంభమైందని, దీని ద్వారా వ్యాధి నిర్ధారణ కోసం క్షయ అనుమానితులకు గ్రామాల్లో సైతం ఎక్స్‌రే పరీక్షలు జరిపి, వ్యాధి సోకిన వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఎవరికైతే రెండు వారాలకు మించి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం సాయంత్రం వేళ జ్వరం రావడం, ఆకస్మికంగా బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉంటాయో అలాంటి వారందరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షల అనంతరం క్షయ వ్యాధి ఉన్నట్లు గుర్తిస్తే దగ్గరలో ఉన్న టీబీ హాస్పిటల్‌కు రెఫర్ చేయాలని కోరారు. ప్రైవేటు వైద్యులు టీబీ నివారణకు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల హెచ్ఓడీలు, వైద్యులు, టీబీ నివారణ సిబ్బంది, పీపీఎం కోఆర్డినేటర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దుత్తలూరు మండలంలో పంచాయితీలకు ప్రత్యేక అధికారుల కేటాయింపు

**దుత్తలూరు మార్చి 3 ప్రభాతవార్త :** పంచాయితీలకు గురువారంతో పాలక వర్గాల గడువు ముగియడంతో ఉన్నతాధికారులు ప్రత్యేకాధికారులను కేటాయించారు. శుక్రవారం నుండి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది.నర్రవాడకు ఎంపిడివో ఎల్ చెంచమ్మ, దుత్తులూరు పంచాయితీకి డిప్యూటి ఎంపిడివో ఎం మల్లికార్జున,కొత్తపేట వెంగన్నపాళెం పంచాయితీలకు తహసిల్దారు యనమల నాగరాజు,నందిపాడు,రెడ్లదిన్నె పంచాయితీలకు డిప్యూటి తహసిల్దారు పి.సందాని, తెడ్డుపాడు,తిమ్మాపురం, పంచాయితీలకు గ్రామ సచివా లయ డిప్యూటి ఎంపిడిఒ పి.రామకృష్ణారెడ్డి,ఏరుకొల్లు భైరవరం పంచాయితీలకు ఇరిగేషన్ ఏఈ వెంకట సుబ్బయ్య, బ్రహ్మేశ్వరం, బండకిందపల్లి పంచాయితీలకు ఏంఈఒ-2రంగయ్య,రాచవారి పల్లికి ఆర్‌డ బ్ల్యూస్ ఏఈ కె వరప్రసాద్,సోమలరేగడ,బోడవారిపల్లి పంచాయితీలకు ఎంఎఇఒ 1,పాజుల్లా,వెంకటం పల్లి ,పాపం పల్లి పంచాయితీలకు ఎంపిడిఒ కార్యాలయం ఏవో ఎస్‌కె కాలేషాలను ప్రత్యేకాధి కారులుగా నియమించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నెల్లూరు,ఏప్రిల్3,ప్రభాతవార్త-వైద్యం:** శనివారం ఉస్మాన్ సాహెబ్ పేట రాములవారి రథోత్సవం కారణంగా విద్యుత్ అంతరాయం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా క్రింది ప్రాంతాలలో నిలిపివేయబడును.రేబాలవీధి,శివాలయంవీధి,తడికలబజార్, ఉస్మాన సాహెబ్ పేట వినియోగ దారులు ముందస్తు చర్యల తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసు కోవాలని తెలియ జేస్తున్నాము.33/1 కేవీ రామమూర్తి నగర్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉదయం 9గంటలు నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా కింది ప్రాంతా లలో నిలిపి వేయబడును. రామూర్తినగర్, కర్ణాలమిట్ట, రామలింగాపురం వినియోగదారులు ముందస్తు చర్యాలు తీసుకో వాలని అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలియ జేశారు.

## మండే కాలం... వైద్య శాఖ సన్నద్ధం డాక్టర్.నాగరాజు

**కోట,ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** వేసవి రావడంతో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ సారి ఎండలు తీవ్రత అధికంగా ఉంటుందని వాతావారణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఈ ప్రభావం ప్రధానంగా వృద్దులు,గర్భిణులు, చిన్న పిల్లలపై ఎక్కువగా ఉంటుంది, ఈ నేపద్యంలో రానున్న మూడు మాసాల ఆరోగ్య పరంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా వైద్య ఆరోగ్య శాఖ సన్నద్ధమవుతోంది. ఇందుకు సంబంధించి వైద్యులు, సిబ్బందికి అధికారులు ఆదేశాలిచ్చారు. కార్యాచరణ రూపొందించుకుని వెంటనే అమలు చేయాలని సూచించారు.**గ్రామాల్లోకి ఓఆర్ఎస్ ప్యాకెట్లు :** ఇప్పటి వరకు పీహెచ్‌సీ, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుతున్నారు. ఇకపై వీటిని గ్రామ స్థాయిలోనూ అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఆశా మిడ్లలెవల్ హెల్త్ ప్రొవైడర్ వద్ద ఉంచి అవసరమైన వారికి అందచేస్తారు. ఇప్పటికే అన్ని పీహెచ్‌సీలకు ఒఆర్ఎస్ పంపిణీ చేశారు. సెలైన్లు, మందులు నాలుగు నెలలకు సరిపోయేలా ఆసుపత్రులకు అందిస్తారు. ప్రజలు వడదెబ్బ బారిని పడకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో తాగునీటి వనరులు సురక్షింగా ఉన్నాయో లేదా పరిశీలిస్తారు.అవసరాన్ని బట్టి క్లోరినేషన్ చేపడతారు **మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలి:** వేసవి నేపధ్య ంలో ప్రజలు తమ పనులును ఉదయం 10 గంటల లోపే సాయంత్రం 5 గంటలపైన చేసుకో వాలని చిట్టేడు ఆరోగ్య ఉప కేంద్రం డాక్టర్ జి.నాగరాజు సూచించారు. ప్రధానంగా పశువుల,గొర్రెల కాపు రాలు ఎండలో నిత్యం ఉంటారని అటువంటి వారు గొడుగులు తీసుకెళ్లాలని, ఎక్కవగా మంచి నీళ్ల తీసు కొవాలని ఆయన సూచించారు.మజ్జిగ,ఆలసట, నీరసంగా ఉంటే వేంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వన్‌మంత్-వన్‌విలేజ్-ఫోర్ విజిట్స్

**మర్రిపాడు,ఏప్రిల్3,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని ప్రజలకు గ్రామాల్లోనెలకొన్న రెవెన్యూ ఇతర సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రతినెల ఒక గ్రామంలో నాలుగు పర్యాయాలు సందర్శించి వన్‌మంత్-వన్‌విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమం ద్వారా ఆ గ్రామంలో ఉన్న అన్ని రెవెన్యూ , ఇతర సమస్యల పై సమీక్ష నిర్వహించి ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించి త్వరితిగతన పరిష్కారానికి ప్రజల ముంగిటకు అధికార యంత్రాంగాన్ని తీసుకెళ్ళాలని తలపెట్టిన ఈ నూతన బృహత్తర కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే మండలంలో ఉన్న రెవెన్యూ గ్రామాల్లో ఏ మాసంలో సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తామో తెలియజేసి షెడ్యూల్‌ను ఖరారు చేశామని అందులో భాగంగా ఏప్రిల్ నెలలో పల్లవోలు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తహసిల్దార్ తెలిపారు. మర్రిపాడు మండలంలో మొదటి విడతగా శనివారం మధ్యాహ్నం 3గంటలకు పల్లవోలు గ్రామ సచివాలయంలో మండల స్థాయి అధికారులతో గ్రామ సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు పాల్గొని తమ భూ సమస్యలు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహిసల్దార్ కోరారు.

## బత్తల వారి వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**దుత్తలూరు మార్చి 3 ప్రభాతవార్త :** దుత్తలూరు మండలం, కమ్మవారిపాలెం గ్రామంలో బత్తల రమణయ్య - జయమ్మ దంపతుల కుమారుడు శ్రీనివాస్ వివాహ వేడుకలలో భాగంగా నిర్వ హించిన గంధపు నలుగు కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ విచ్చేసి వరుడు శ్రీనివాస్‌ను అక్షి ంతలు వేసి ఆశీర్వదించి, ఆయన జీవితంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలని ఆకాం క్షి ంచారు. నూతన దాంపత్య జీవితం ఆనందంగా, విజయవంతంగా సాగాలని హృదయపూర్వక శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా ముచ్చటించి, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ వేడుకలో గ్రామస్థులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని నవ వరుడును ఆశీర్వదించారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల



**దుత్తలూరు మార్చి 3 ప్రభాతవార్త :** దుత్తలూరు మండలం, కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన నూతేటి రామకృష్ణ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అకాల మరణం చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. వారి మృతితో కుటుంబ సభ్యులు మాత్రమే కాకుండా గ్రామ ప్రజలందరూ దుఃఖంలో మునిగిపోయారు. ఈ విషాద వార్త తెలుసుకున్న గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ స్వయంగా గ్రామానికి చేరుకొని రామకృష్ణ గారి పార్థివదేహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రామకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని ఆత్మీయంగా ఓదార్పు చెప్పారు. కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఘటన పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించేలా మాట్లాడారు.

## ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేసిన జెవివి



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట వెంక టేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం కావలి విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల హందీ ఉపాధ్యాయిని జి. కళ్యాణి సౌజన్యంతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు రైతుబజార్ వద్ద గుడ్డ సంచులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా పట్టణ ఈఎన్‌టి వైద్య నిపుణులు సి.విజయభాస్కర్‌రావు పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తు తరాలకి స్వచమైన పర్యావరణాన్ని అందించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్లాస్టిక్ కవర్లు భూమిలో కలవడానికి వందల ఏళ్ళు పడుతుందని ఇది భూసారాన్ని దెబ్బతీయడమే కాక, మూగజీవాల ప్రాణాలకు కూడా ముప్పుగా పరిగణమిస్తుందని తదెలిపారు. అనంతరం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్న అడుగు సమాజంలో పెద్ద మార్పుకు నాంది పలుకుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం వైపు అడుగులు వేయాలని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, గుడూలరు ఎంఈఓ హరేరామ్, ఉపాధ్యాయులు కందికట్టు నారాయణ, శ్రీకర్ల వెంకయ్య, సి.కల్లయ్య, సంయుక్త కార్యదర్శులు సి.శారద, అమిరిశెటిట హాజరత్తయ్య, మండవ వెంకటరమణయ్య,జెవివి కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బాలాజీ నగర్ కోదండరాముని రథోత్సవం

**– నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దంపతులు ఉభయకర్తలుగా బాలాజీ నగర్ పురవీధుల్లో కోదండ రాముడి రథయాత్ర**



**నెల్లూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త-వైద్యం :** వెండి తాపడాల కొరకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షలు విరాళంగా నగదును సమర్పించిన కోటం రెడ్డి శ్రీనివాసులురెడ్డి, సంధ్య. ఈ సందర్భంగా కోటం రెడ్డి మాట్లాడుతూ రథోత్సవానికి ఉభయకర్తలుగా ఉండడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. నిన్ననే రాజధాని అమరావతికి రాజ్యాంగబద్ధమైన పటిష్టమైన రక్షణ కలిగే విధంగా పార్లమెంట్‌లో తీర్మానించిన ప్రధాని మోడీకిముఖ్యమంత్రి చంద్రబాబుకి, లోకేష్‌కి, పవన్ కళ్యాణ్‌కి, మంత్రి నారాయణకి ధన్యవాదాలు తెలియజేస్తూ అమరావతి త్వరగా నిర్మాణం జరగాలని, అదే విధంగా నెల్లూరు నగర, తూర్పు ప్రాంత ప్రజలు బాలాజీ నగర్ ఏసీ నగర్ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని భగవంతుని కోరుతున్నానని తెలిపారు. మా దైవం నందమూరి బాలకృష్ణకు శ్రీరామచంద్రుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. సీతమ్మ సేన పేరుతో బాలాజీ నగర్ ఏసీ నగర్ మహిళలే చివర వరకు రథాన్ని లాగడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అడుగడుగునా భక్తుల నీరాజన హారతులతో, చిన్న పిల్లల ఉత్సాహభరితమైన నృత్యాలతో మిరుమిట్లు గొలిపే ఆణసంచా ధ్వనులతో, హోరెత్తిన జై శ్రీరామ్ నినాదాలతో కోలాహలంగా బాలాజీ నగర్, ఏసీ నగర్ పురవీధుల్లో తిరుగాడిన రథం. దారి పొడవునా ప్రసాదాలు, మజ్జిగ ప్యాకెట్లు, శీతల పానీయాలు పంచిన బాలాజీ నగర్, ఏసీ నగర్ ప్రజలు. ఆద్యంతము పర్యవేక్షించిన బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్. దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు అర్చక బృందం మంత్రోచ్ఛరణల మధ్య ఆగమ, వైదిక సంస్కృతితో మంగళ వాయిద్యాలతో సాగిన కోదండ రామయ్య రథయాత్ర. ఈ కార్యక్రమంలో అంచూరి శ్రీనివాసులు నాయుడు, ఆకుల హనుమంతరావు, తానే మస్తాన్, పసుపులేటి మల్లిఖార్జున, సుభాన్ భాష, నవులూరు శ్రీకీష్ణ, వేట శిశధర్,పెంచల్ చౌదరి, ఉచ్చి భార్గవ్ రామ్, జీవీ రెడ్డి, మౌళి నరేంద్ర, దశరథ, పార్థు, అరుణ్, జలదంకి రమేష్,ఆలయ కమిటీ సభ్యులు అమరా మోహన్‌రావు, ఎంపీ ఆంజనేయులు, తన్నీరు మస్తానయ్య, ఎస్వీ రత్నం,సత్యం బాబురావు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై హర్షం

**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**ఏపి రాష్ట్ర రాజధాని అమరాతికి చట్టబద్దత కల్పించడంపై మిషన్ డైరెక్టర్ మెప్మా ఆదేశాల మేరకు స్థానిక మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ సూచనలతో మెప్మా పిఆర్‌సి భవనంలో ప్రతి సభ్యురాలు తన ఇంటిముందు ముగ్గులతో దీపాలు వెలిగించి మెప్మా రీసోర్స్ పర్సన్, ఆర్గనైజర్స్ సిటి మిషన్ మేనేజర్ ప్రతి సభ్యురాలు అమరావతి రాజధానికి చట్టబద్దతను కల్పించడంపై హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ అనందంతో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం భారతి, సిఓలు కొండయ్య, అరుణ, ప్రసన్న, ప్రతాప్, సునీత, ఆర్పీలు పాల్గొన్నారు.

## నార్త్ రాజుపాలెం సెంటనరీ బాప్టిస్ట్ చర్చిలో భక్తుల సందడి



**కొడవలూరు,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో ఉన్న సెంటనరీ బాప్టిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యేసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాస్టర్ బైబిల్ సందేశం అందిస్తూ యేసు ప్రభువు చూపిన ప్రేమ, త్యాగం మానవాళికి మార్గదర్శకమని పేర్కొ న్నారు. కష్టకాలాల్లో సహనం, సేవాభావం అవసరమని సూచించారు. ప్రార్థనల అనంతరం విశ్వాసులు మోన దీక్ష పాటించి యేసు క్రీస్తు సిలువ వేదనలను స్మరించుకున్నారు. భక్తులు శాంతి, ఐక్యత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి రెవరెండ్ జాకోబ్ సుధీర్ , సంఘ చైర్మన్ డాక్టర్ సి.జోనోతాన్ , సంఘ సెక్రటరీ సూరి నెహెమ్మ , సంఘ ట్రెజరర్ ప్రదీప్ , స్థానిక సంఘ సభ్యులు మరియు స్టాండింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వైసీపీ నేతను పరామర్శించిన చలపతిరావు



**కొడవలూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంధిపూడి రాజ్‌కుమార్ ఇటీవల కాళ్లకు గాయమై శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుం టు న్నారు. ఈ నేపథ్యంలో ఆయనను వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు వీరి చలపతిరావు శుక్రవారం స్వగృహానికి వెళ్లి పరామ ర్శించారు. రాజ్‌కుమార్ ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నెలవాయి మాణిక్యరావు, జడ్డా సాయికుమార్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత- ఐదు కోట్ల ఆంధ్రుల ఆశయాలకు గెలుపు

**– ఇందుకూరుపేట తాలూకా అధ్యక్షుడు పి.రామిరెడ్డి**



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి సవరణలు చేస్తూ, అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా నిర్ధారిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఇందుకూరుపేట తాలూకా అధ్యక్షులు పి.రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన కీలక అంశాలను ప్రస్తావించారు. ఫిబ్రవరి 29న రాష్ట్ర అసెంబ్లీ అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం ఒక విప్లవాత్మక అడుగు అని పేర్కొన్నారు. దానికి కొనసాగింపుగా ఏప్రిల్ 1,2 తేదీల్లో లోక్‌సభ, రాజ్యసభల్లో వెనువెంటనే ఆమోదం లభించడం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. అమరావతి అంటే కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాదు, అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం. అమరావతి అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. పేదరికం లేని నవ్యాంధ్ర నిర్మాణానికి, రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు ఇది ఒక బలమైన పునాది అని పి.రామిరెడ్డి అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయని, ఆంధ్రప్రదేశ్ మళ్ళీ తన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని అలాగే ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 1500 కోట్లు విడుదల చేయడం, 7000 కోట్లు బకాయిలు క్రింద చెల్లింపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం కావడం ఈ సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలపై, రావాల్సిన బకాయిలపై నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర జేఏసీ చైర్మన్ కామ్రేడ్ అలపర్తి విద్యా సాగర్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణకి, రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి మల్లిఖార్జునరావు, సహాధ్యక్షులు డాక్టర్ పి.శ్రావణి, ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మేశ్వర నాయుడు, రమ; మహిళ సంయుక్త కార్యదర్శి వాణి, మహిళా విభాగం జిల్లా వైస్ చైర్‌పర్సన్ జీవ కుమారి, తాలూకా చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మీ, కన్వీనర్ ఉమామహేశ్వరి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మ హత్య



**గూడూరు రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** గూడూరు మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ తిరుపతయ్య వివరాల మేరకు మృతురాలు ఇందిరానగర్‌కి చెందిన వీణ జెస్సీ (23)గా గుర్తించామన్నారు. భర్త వేధింపులతో వివాహిత ఉరివేసుకొని చనిపోయిందన్నారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. మృతిరాలి తల్లి ఫిర్యాదు మేరకు భర్త పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తిరుపతయ్య పేర్కొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు





**కోవూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** కోవూరులోని శారాబిలాక్ మెమోరియల్ సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ఆరాధనా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రెవరెండ్ బి. రాజేష్ మాట్లాడుతూ ప్రభుతవైన ఏసు శిలువ పైన చివరిగా మాట్లాడిన ఏడు మాటలను సంఘస్తులకు వ్యాఖ్య బోధన చేశారు.సర్వమానవాళి పాప విమోచనకు పరిశుద్ధుడైన ఏసుప్రభువు ప్రజల కోసం రక్తాన్ని శిలువులో దారపోసి ప్రాణాలు విడిచిన రోజునే గుడ్‌ఫ్రైడే అంటారన్నారు. ఈ సందర్భంగా పలువురు గుడ్ ఫ్రైడేకు సంబంధించిన పలు విషయాలను విశదీకరించారు.

ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ పాటూరు జయ ప్రకాష్, వైస్ చైర్మన్ నాగేటి శ్రీనివాసులు, కార్యదర్శి కలిచేటి రాజ్‌కుమార్, కోశాధికారి తొగురు లవకుమార్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, సంఘస్తులు ఉన్నారు.

## సెంట్రల్ బాప్టిస్టు చర్చిలో ఘనంగా వేడుకలు

**కోవూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** కోవూరులోని లక్ష్మీనగర్‌లో వెలసి ఉన్న పీపీఎం సెంట్రల్ బాప్టిస్టు చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రెవరెండ్ వీఆర్ దినకర్ గుడ్‌ఫ్రైడేకు సంబంధించిన పూర్తి వివరాలను సంఘస్తులకు తెలియజేశారు,సర్వమానవాళి పాప విమోచనకు పరిశుద్ధుడైన ఏసుప్రభువు ప్రజల కోసం రక్తాన్ని శిలువులో దారపోసి ప్రాణాలు విడిచిన రోజునే గుడ్‌ఫ్రైడే అంటారన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సంఘస్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం



**కోవూరు, ఏప్రిల్3 ప్రభాతవార్త :** కోవూరులోని దక్షిణా ముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మే 12న జరగనున్న హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరి ంచుకుని దేవాలయ ప్రాంగణంలో 41 రోజుల పాటు హనుమాన్ చాలీసా పారాయణాన్ని భక్త బృందం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించింది. ఈ 41 రోజుల పాటు ఈ హనుమాన్ చాలీసా పారాయణం ఆలయ ప్రాంగణంలో నిరాటంకంగా కొనసాగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు తెలిపారు. భక్తులు పాల్గొని స్వామివారి కరుణా కటాక్షాలు పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## డ్వాక్రా మహిళల్లో 'అక్షర ' వెలుగులు

## కలం పట్టి సంతకం చేస్తున్న వయోజనులు



**కోట,3 ప్రభాతవార్త :** డ్వాక్రా మహిళల్లో వయోజన విద్య అక్షర వెలుగులు నిపుంతోంది. తమ పేరు సైతం రాయలేని వారు వేలిముద్రల స్థాయి నుంచి పెన్ను పట్టుకుని ఎంచక్కా సంతకం చేయగలుగుతున్నారు. ఉల్లాస్ కార్యక్రమం ఈమార్పునకు దోహదపడింది. అక్షరాంధ్ర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దీనిని పకడ్బందీగా నిర్వహిస్తుంది. ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్న మండలంలోని 2734 మందికి పరీక్షలు నిర్వహించారు. వీరుందరూ చదవడం, రాయడం, చేయగలుగు తున్నా రని ఎపిఎం అనిల తెలిపారు.గతంలో వీరంతా సమావేశాలకు హాజరై ఆర్పీలు, ఎక్కడ వేలిముద్రలు వేయ మంటే అక్కడ వేసే వారు.బ్యాంకు రుణాలు పొందాలన్నా ఆర్థిక లావాదేవీలు ,పథకాల విధి విదానాలు తెలుసుకునేందుకు డ్వాక్రా ప్రతినిధులును ఆశ్రంచాల్సి వచ్చేది.ఇప్పుడు వీరందురూ అక్షర చైతన్యంతో సంతకాలు చేస్తూ అన్నింటినీ తెలుసుకుగులగుతున్నారని అనిల చెప్పారు.

## బోగోలులో ట్రాఫిక్ కష్టాలు తీరేది ఎప్పుడు?



**బిట్రగుంట మార్చి 3ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో రైల్వే ఎల్ సి గేట్ 144 వద్ద ట్రాఫిక్ కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇక్కడ ప్రతిపాదించిన ఆర్‌ఓబి నిర్మాణం చేపట్టకపోవడంతో, నిరంతరం ట్రాఫిక్ ని నియంత్రించాల్సిన పోలీస్ యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ఎల్ సి గేటు క్రాస్ ఓవర్ పాయింట్ కావడం వల్ల మూడు లైన్లలో రైళ్ల రాకపోకలు జరుగుతుండడం వల్ల ప్రతినిత్యం గేటు వేస్తే గంటల తరబడి వాహనదారులు నిరీక్షణ చేయాల్సి ఉంటుంది. రైళ్లు వెళ్లగానే రైల్వే గేటు తీయడంతో క్రమ పద్ధతిలో వెళ్లాల్సిన వాహనాలు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిం ్తుండడంతో ట్రాఫిక్కుకు కొత్త తలనొప్పులు వస్తున్నాయి దీనివల్ల అత్యవసరంగా వెళ్లాల్సిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు స్పందించి ఇక్కడ మంజూరైన ఆర్‌ఓబి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తే ఈ లోపు పోలీస్ యంత్రాంగం స్పందించి అప్పటివరకు ట్రాఫిక్ క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే




**అల్లూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** అల్లూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్ర మంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నెలలో రెండు రోజులు అల్లూరు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు ప్రజాదర్బార్ నిర్వహించి సమస్య మీద పరిష్కారం మాది అనే విధంగా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందు ఉంటానని ఎంపి మేవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కలసి అల్లూరు సెంట్రల్ లైటింగ్ మండలంలో అంతర్గత రోడ్లు మంచినీటతి సదుపాయాలు దేవాలయాల నిర్మాణాలకు పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మేడా క్రిష్ణారెడ్డి, సామంతుల పరంధామరెడినడ, రేబాల శంకర్‌రెడ్డి, క్రిష్ణచైతన్య ఊటు శ్రీకాంత్‌రెడ్డి, కలికే చంద్రశేఖర్‌రెడ్డి, సామంతుల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్‌కె.నజీర్‌బాష, ఖదీర్, ఎందేటి హరిక్రిష్ణ, అంబటి రాజేంద్ర, సిహెచ్ రాజశేఖర్‌బాబు, మండలంలోని ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన




**నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం ఈనెల 2వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మూడవ తేదీ శుక్రవారం నుండి గ్రామ పంచాయతీల పరిపా లన కోసం ప్రత్యేక అధికారులను నియమించారు. నెల్లూరు రూరల్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు, ప్రత్యేక అధికారుల నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా దేవరపాలెం, కాకుపల్లిబిట్-1 వి.శైలేంద్రకుమార్ ఎంపీడీవో కార్యాలయ ఏవో, ఆమంచర్ల, పొట్టేపాళెం బి.రాజశేఖర్ పంచాయతీరాజ్ శాఖ ఏఈ, దొంతాళి, గొల్లకందుకూరు, కొత్త వెల్లంటి, పాత వెల్లంటి జే.వెంకట రమేష్ డిప్యూటీ ఎంపీడీవో కలివెలపాళెం, మాదరాజు గూడూరు, ములుమూడి జి.పద్మజ డిప్యూటీ ఎంపీడీవో, కొండ్లపూడికి ప్రత్యేక అధికారికగా ఎంఈఓ ఆర్.మురళీధర్, కొమ్మరపూడి, సజ్జాపురం, కందమూరు ఎస్వీ నాగమోహన్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్, సౌత్ మోపూరు, ఉప్పుటూరు, పెనుబర్తి ఎన్.బాలసుబ్రహ్మణ్యం అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నీటిపారుదల శాఖ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇక నుంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది.

## కండలేరులో 46.190 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),ఏప్రిల్03ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో శుక్రవారం ఉదయానికి 46.190 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 150 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 400 క్యూసెక్కుల చొప్పున మొత్తం 550 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## అమరావతికి చట్టబద్ధత

**– ఐదు కోట్ల ఆంధ్రుల ఆశయాలకు గెలుపు**



**వింజమూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి సవరణలు చేస్తూ, అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా నిర్ధారిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై ఏపీ ఎన్జీవో అసోసియేషన్ వింజమూరు తాలూకా(కలిగిరి, కొండాపురం, వింజమూరు మండలాలు) అధ్యక్షులు, ఏపీ జేఏసీ చైర్మన్ వెలుగోటి మధు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవ తీర్మాణం చేయడం ఒక విప్లవాత్మక అడుగు అని పేర్కొన్నారు. దానికి కొనసాగింపుగా ఏప్రిల్ 1,2వ తేదీల్లో లోక్‌సభ, రాజ్యసభల్లో వెనువెంటనే ఆమోదం లభించడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్దికి నిదర్శనమని ఆయన అన్నారు. అమరావతి అంటే కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాదు, అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం. అమరావతి అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. పేదరికం లేని నవ్యాంధ్ర నిర్మాణానికి, రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు ఇది ఒక బలమైన పునాది అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయని, ఆంధ్రప్రదేశ్ మళ్ళీ తన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని, అలాగే ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 1500 కోట్లు విడుదల చేయడం, 7000 కోట్లు బకాయిలు క్రింద చెల్లింపు చేయడానికిరాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం కావడం ఈ సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలపై, రావాల్సిన బకాయిలపై నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర జేఏసీ చైర్మన్ కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణకి, రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొప్పోలు రామారావు, సహాధ్యక్షులు ఎం.కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు వింజమూరు ఎంపీడీవో కే.శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి పి.నరసయ్య, సంయుక్త కార్యదర్శులు బి.రామిరెడ్డి, ఏ.వివేకా, బి.విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. సర్వేపల్లిలో ప్రజా దర్బార్‌కు భారీ స్పందన



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** సర్వేపల్లి నియోజ కవర్గ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి శుక్రవారం భారీ స్పందన లభించింది. నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ప్రజలు వివిధ సమస్యలపై పెద్ద ఎత్తున అర్జీలు సమర్పి ంచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేం ద్ర, పీఏసీఎస్ చైర్మన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి, చింతోపు నాయకులు మాగుంట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజాదర్బార్ సందర్భంగా తోటపల్లి గూడూరు మండలంలోని కోవెరపాలెం గ్రామానికి చెందిన మాజీ మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరిందని, తక్షణమే నూతన భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. అలాగే కృష్ణారెడ్డి పాలెం మెయిన్ రోడ్ నుంచి కోవెరపాలెం వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రామంలోని అంగన్వాడీ భవనం స్లాబ్ దెబ్బతిని వర్షాల సమయంలో నీరు లోపలికి చేరుతున్నదని, తారు రోడ్డు గుంతలతో దెబ్బతిన్నందున దానిని సీసీ రోడ్డుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్యాలయం పూర్తిగా పాడైపోయిన నేపథ్యంలో శాసనసభ్యులు,అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. బొమ్మి సురేంద్ర మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కట్టుబడి పనిచేస్తున్నారని స్పష్టం చేశారు.

## కావలి చెందిన దనుష న్యాయమూర్తిగా ఎంపిక



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**కావలి బృందావనం హౌసింగ్ కాలనీకి చెందిన దరిశి శ్యాంప్రసాద్, వనజ దంపతుల కుమార్తె దరిశి వెంకట దనుష వెలువడిన ఏపి న్యాయశాఖ పలితాల్లో అత్యుత్తమ ప్రతిభను సాధించి ఏపి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావ డం జరిగింది. ఈ సందర్భంగా దనుషా మాట్లా డుతూ తల్లిదండ్రులు, సహచర మిత్రులు, శ్రేయా భిలాషులు, బంధువులు ఎంతో ప్రోత్సహించారని తెలిపారు. అమెకు పట్టణంలోని పలువురు ప్రముఖులు, బృందావనం హౌసింగ్ కాలనీలోని పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## నృసింహుని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తాం : ఎమ్మెల్యే



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్03ప్రభాతార్త :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి బ్రహ్మో త్సవాలను అన్ని శాఖలను సమన్వయం చేసుకొని విజయ వంతం చేయడం జరుగుతుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురు గొండ్ల రామకృష్ణ తెలిపారు. శుక్రవారం పెంచలకోనలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఈ నెల 27 నుండి మే నెల 3వ తేది వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలపై నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోషి అనుషాతో కలసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లపై శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రజల రవాణాకు ఇబ్బంది కలుగకుండా భక్తు రద్దీకి అనుగుణంగా బస్సులను రాపూరు, వెంకటగిరి, గూడూరు, నెల్లూరు, ఆత్మకూరు నుండే కాక కడప జిల్లాలోని కడప, రాజంపేట, ప్రొద్దుటూరు డిపోల నుండి కూడా బస్సులు నడపనున్నట్లు ఆర్టీసి అధికా రులు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో వచ్చే భక్తులకు వైద్య సేవలను అందించేందుకు ప్రత్యేకంగా వైద్యశిబిరం ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలను అందిస్తామని వైద్యాధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ఎటు వంటి తోపులాటలు, అసాంఘిక కార్యకలాపాలు లేకుండా చూడటంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు పోలీసు శాఖ ద్వారా తీసుకుంటామని రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఎక్సైజ్ వారు బ్రహ్మోత్సవాల సమయంలో గోనుపల్లిలోని మద్యం దుకాణాలను మూసి వేయడంతో పాటు, చుట్టు పక్కల గ్రామాలలో బెల్టు దుకాణాలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఆర్ అండ్ బి అధికారులు ఆధ్వానంగా వున్న రోడ్డుకు మరమత్తులు నిర్వహించడంతో పాటు, రోడ్డు పక్కనే వాలి వున్న చెట్లను కొట్టి, రోడ్డు పక్కన బర్మ్స్ కి మట్టి తోలాలని చెప్పారు. ఈ సమావేశానికి అర్ అండ్ బీ అధికారులు హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖా వారు బ్రహ్మోత్సవాలలో ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా వుండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు మంచినీటి ఇబ్బందుల తలెత్తకుండా రోడ్డు పక్కన వున్న గ్రామాల వద్ద మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని యంపీడీఓ మారెళ్ళ భవానికి ఎమ్మెల్యే సూచించారు. అగ్ని ప్రమదాల నివారణకు అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో వుంచాలని ఎమ్మెల్యే చెప్పారు. బ్రహ్మోత్సవాల సమయంలో తాగునీటి ట్యాంకులు అన్నింటికి క్లోరినేషన్ నిర్వహించడంతో పాటు,పెద్ద ఎత్తున పారిశుద్య చర్యలు కూడా చేపట్టనున్నట్లు ఆర్ డబ్యూఎస్ అధికారులు తెలిపారు.అనంతరం దేవస్థానం ఉప కమీషనర్ మాట్లాడుతూ గత బ్రహ్మోత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించామని,ఈ బ్రహ్మోత్సవాలలో కూడా పెద్ద ఎత్తున వచ్చే స్వామి వారి భక్తులకు త్వరితగతిన స్వామి వారి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ పర్యాయం అన్నద ానాలు నిర్వహించే వారికి అందరికి ఒక ప్రదేశాన్ని గుర్తించి అన్ని అన్నదానాలు ఒకే దగ్గర నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్ అండ్ బి అధికారులు రాపూరు..చిట్వేలి ఘాట్ రోడ్డులో మరమత్తులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పోలీస్,ఫైర్ రెవెన్యూ, అటవీ శాఖ, ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేందు వీలుగా సీసీ కెమరాలతో కూడిన ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. భక్తులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఎవరిపైనా దురుసుగా ప్రవర్తించరాదని ఎమ్మెల్యే అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్కరు బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి,దేవస్థానం ఎఇ వినోద్, రాపూరు సొసైటీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, కలువాయి మండల టిడిపి అధ్యక్షుడు చల్లా రఘురామి రెడ్డి, మాజీ పాలకమండలి సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్, రాపూరు తహాశిల్దార్ లక్ష్మీనరసింహం,తెలుగుదేశం పార్టీ నాయకులు ఈగా రాజా రెడ్డి, వివిధ శాఖాల అధికారులు, నాయకులు పాల్గోన్నారు.

## మనుబోలులో సోమిరెడ్డి బైకు ర్యాలీ



**మనుబోలు మార్చి 3 ప్రభాతవార్త :** అమరావతిని రాజ ధానిగా దేశంలోని చట్ట సభలలో చట్టం చేసేందుకు గర్వకా రణమని కేంద్ర ప్రభుత్వానికి మనం రుణపడి ఉంటామని సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి అన్నారు. అందుకుగాను శుక్రవారం నాడు ఆయన ఆద్వర్యంలో స్దానిక అంబేద్కర్ విగ్రహం నుండి బైపాస్ కూడలి వరకు బైకు ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలోని 11 పార్టీలు అమరావతి రాజధానికి మద్దతు పలికాయని అన్నారు. శాసనసభలో 11 సీట్లు ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. అమరావతి రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని దేశంలో మొట్టమొదటి సారిగా ల్యాండ్ పోలింగ్ కింద 29 వేల మంది రైతుల కుటుంబాలు అమరావతి కోసం కేసులు పెట్టించుకున్నారని ఇలా భూములు త్యాగాలు చేసిన ఆడపడుచులు నెల్లూరు నుండి తిరుమలకు పాదయాత్ర వెలుతుంటే పోలీసుల చేత టెంట్లు లాగేసి రోడ్లుమీద కూర్చోబెట్టిన ఘనత అప్పటి మాజీ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డిది అని అన్నారు. భగవంతుడు వీళ్ళందరికి బుద్ది చెప్పారని విమర్శించారు. ఈకార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, ముంగర విజయబాస్కర్‌రెడ్డి, దందు చంద్ర శేఖర్‌రెడ్డి, సాని వెంకటరమణయ్య,శివుడురాజాగౌడ్, చేరెడ్డి పద్యనాభరెడ్డి,రాయపాటి కిరణ్‌కుమార్, చిట ్టిబాబు, లక్ష్మయాదవ్,విజయ్‌వినీల్ ,జితేంద్ర గౌడ్ తదితర మండల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత ఐదుకోట్ల ఆంధ్రుల ఆశయాలకు గెలుపు



కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : ఏపి పునర్విభజన చట్టానికి సవరణలు చేస్తూ అవరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా నిర్ధారిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చారిత్రాత్మక నిర్ణయంపై ఏఈ ఎన్జిఒ అసోసియేషన్ కావలి అధ్యక్షులు ఏపి జేఏసి ఛైర్మెన్ ఎస్.శివకుమార్ శుక్రవారం హర్షం వ్యక్తం చేవారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయం చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయని కొనియాడారు. రాష్ట్ర అసెంబ్లీ అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవ తీర్మాణం చేయడం ఒక విప్లవాత్మక అడుగు అని పేర్కొ న్నారు. దానికి కొనసాగింపుగా ఏప్రిల్ 1, 2తేదీల్లో లోక్‌సభ, రాజ్యసభల్లో వెనువెంటనే ఆమోదం లభించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. అమరావతి అంటే కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాదని ఐదుకోట్ల అంధ్రుల ఆత్మగౌరవం అన్నారు. అమరావతి అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు ఇది ఒక బలమైన పు నాదిగా అభివర్ణించారు. ఉద్యోగులకు రావాల్సి న పెండింగ్ బకాయిలలో బా గంగా ప్రభుత్వం 1500కోట్లు విడుదల చేయడం రూ.700కోట్లు బకాయిలు కింద చెల్లింపు చేయడానికి ప్రభుత్వం సన్నద్ధం కావడం సంతోష కరమన్నారు. ఉద్యోగుల సమస్యలపై రావాల్సి న బకాయిలపై నిరంతరం కృషిచేస్తున్న రాష్ట్ర అ ధ్యక్షులు, రాష్ట్ర జేఏసి ఛైర్మెన్ కామ్రేడ్ అలపర్తి విద్యా సాగర్‌కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి .రమణ, రాష్ట్ర జేఏసి సెక్రటరీ జనరల్ కె.ఎస్ఎస్ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.







## యోగాతో ఒత్తిడి దూరం



**కోట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగులు, విద్యార్థులు విధినిర్వహణలో ఎన్నో ఒత్తిళ్లకు గురవుతున్నారని ఎన్‌బికెఆర్ ఐఎస్‌డి డైరెక్టర్ డాక్టర్ వి.విజయ కుమార్‌రెడ్డి అన్నారు. కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఎన్‌సిసి ఆధ్వర్యంలో శుక్రవారం ధ్యాన సాధనపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు రోజుకు కనీసం 45 నిముషాల పాటు నడవాలని సూచించారు. ఏకాగ్రత, ఒత్తిడి, మధుమేహం, బిపి నియంత్రణలో ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఒక చెట్టు-ఒక జీవితం అనే నినాదంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటించి వాటిని సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు, ఎన్‌సిసి ఆఫీసర్ మల్లికార్జునరెడ్డి, మెడిటేషన్ ప్రాక్టీషనర్ కె.విజయభాస్కర్‌రెడ్డి, డీన్ హరినాథరెడ్డి, హెచ్ఓడిలు సుబ్బారెడ్డి, పంటా శ్రీహరిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**కోట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** శతాబ్ధాల సాంస్కృతిక చరిత్రకు, వైభవానికి నిలువెత్తు సాక్షంగా, అద్భుత శిల్పకళా సంపద ఈ ఆలయం సొంతం. స్వర్ణముఖి నది ఒడ్డున వెలసిన శైవ క్షేత్రాల్లో ప్రత్యేకత సంతరించుకున్న గూడలిలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయం చోళరాజుల చరిత్రకు నిదర్శనం. ఈ నెల 5వ తేదీ నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. కోట మండలం గూడలిలోని సంగమేశ్వరస్వామి ఆలయానికి పురాతన చరిత్ర ఉంది. త్రైతా యుగమున ఆగస్త్య మహాముని కాశీ నుంచి కన్యాకుమారికి వెళుతూ మార్గమధ్యమున శివపూజకు వేళయినందున స్వర్ణముఖి నది కూడలి వద్ద తన రుద్రాక్ష మాలను ఉంచి శివుని ప్రార్థించడం వలన ఆ రుద్రాక్ష మాల లింగరూపమును దాల్చిందని చరిత్ర చెబుతుంది. 12వ శతాబ్ధంలో చోళరాజు కళింగతుంగ చోళుడు వేటకు వచ్చి కాంతులీనుతున్న రుద్రాక్ష లింగాన్ని పూజించి ఆలయాన్ని నిర్మించినట్లు స్థల పురాణం తెలుపుతుంది. స్వర్ణముఖి నది మూడు పాయలుగా చీలిపోవడంతో కూడలి ప్రాంతం గూడలిగా మారినట్లు చరిత్ర చెబుతుంది. సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తారు. సంతానం లేని మహిళలు బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణ రోజు కోడి వస్త్రాన్ని కట్టుకుని కోడి ముద్దలు భక్తిభావంతో స్వీకరిస్తే సంతానం కలుగుతుందని చెప్తున్నారు. అదే సమయంలో స్వామివారి కల్యాణంతో పాటు అనేక జంటలు ఆలయ ప్రాంగణంలో వివాహాలు చేసుకోవడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం.

**ఉత్సవాల వివరాలు** ఈ నెల 5వ తేదీన అంకురార్పణ, గ్రామోత్సవంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 6న ధ్వజారోహణ, కోడి వస్త్రాలు, 7న శేష వాహనసేవ, 8న హంసవాహన సేవ, 9న బృంగిసేవ, 10న రావణ సేవ, 11న నందిసేవ, 12న రథోత్సవం, 13న గజవాహన గ్రామోత్సవం, 14న స్వామివారి కల్యాణం, 15న ఏకాంత సేవతోబ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పాల్గొంటారని ఆలయ నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పల్లెముల్లు వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయశాఖ ఏఓ పెంచలప్రసాద్ తెలిపారు.

## ఘనంగా ఆర్ ఎస్ ఆర్ 18 వ కాలేజ్ డే






**బిట్రగుంట ఏప్రిల్ 3 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారం 18 వ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ, సహకార శాఖల మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి జేఎన్టీయూ అనంతపురం యూనివర్సిటీలో డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ అండ్ ఆడిట్ గా పని చేస్తున్న ప్రొ ఫెసర్ బి. దుర్గా ప్రసాదు పాల్గొన్నారు అని తెలి పారు. అలాగే అతిథిగా కళాశాల కరస్పాండెంట్ చైర్మన్ గారైన కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి పాల్గొని వి ద్యార్థిని విద్యార్థులకు కళాశాల అందజేస్తున్న ఇన్ఫ్రాస్ట్రక్చర్, ల్యాబ్స్, హాస్టల్ సౌకర్యాలు, లైబ్రరీ సౌకర్యాలు గురించి వివరించారు. అనంతరం అతిథులు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తాను ఇష్టపడిన అంశం మీద కేంద్రీకరించి మంచి ఫలితాలను సాధించాలని అలాగే పెద్దలైన తల్లిదండ్రులు గాని అధ్యాపకుల ద్వారా గాని కనీసం మీ మంచి మిత్రులు నుంచి నీకు అవసరమైన కౌన్సిలింగ్ తీసుకుంటూ చదువులలో రాణించాలని, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి మీ తల్లిదండ్రులకు, మీరు చదివిన కళాశాలకు, మీ అధ్యాపకులకు మంచి గుర్తింపు తీసుకురావాలని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న చెడు వ్యసనాల జోలికి ఎట్టి పరిస్థితుల్లో పోకుండా మీ జీవితాలను కాపాడుకోవాలని అలాగే మంచి సక్సెస్ స్టోరీలను చదువుకుంటూ, ఉత్తేజం అవుతూ సమాజ సేవ చేయాలని, మంచి యువకులుగా తయారు కావాలని విద్యార్థులను కొనియాడారు. రెండవ ముఖ్య అతిథి అయిన ఆచార్య దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా వ్యవస్థలో గల ఉద్యోగ అవకాశాలు, ప్రస్తుతం వస్తున్న మార్పులు, వాటికి అనుగుణంగా విద్యార్థిని విద్యార్థులు నేర్చుకోవాల్సి న నూతన కోర్సులు గురించి, ఉద్యోగ అవకాశాల గురించి తెలియజేశారు. అలాగే క్రమశిక్షణతో నిబద్ధతతో కూడిన విద్య వి ద్యార్థులను ఉన్నత స్థానాలను అధిరోహించడానికి దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. రాజారెడ్డి మరియు ప్రిన్సిపల్ గార్లు మాట్లాడుతూ కళాశాల ప్రస్తుత విద్యా సంవత్సరంలో అందించిన అక్డమిక్ రిపోర్ట్ తో పాటు నిర్వహించిన ప్లేస్మెంట్ ట్రైనింగ్ ఇతర కార్యక్రమాలను సభకు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు చదివి వినిపించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## కార్యకర్త కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ సహకారం



**కోవూరు, ఏప్రిల్3 ప్రభాతవార్త :** కోవూరులోని మసీదు వీధి ప్రాంతంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త పటాన్ బీబీ ఉల్లాఖాన్ కుమారుడు పటాన్ రెహమత్‌ఖాన్ 4 సంవత్సరాల బాబు గుండె వాల్ లీకేజీతో ఆరు నెలలుగా బాధపడుతున్నాడు. ఈ మేరకు సమాచారాన్ని వేమిరెడ్డి దంపతులు దృష్టికి టీడీపీ సీనియర్ నాయకుడు బాల రవి తీసుకెళ్లారు. ఈ మేరకు వేమిరెడ్డి దంపతులు స్పందించి పటాన్ రెహమత్ ఖాన్ వైద్య నిమిత్తం సీఎం సహాయం ద్వారా ఎల్‌వోసీ అందించారు. ఒక నిరుపేద టీడీపీ పార్టీ కార్యకర్త వైద్య నిమిత్తం వేమిరెడ్డి దంపతుల చొరవ, సహకరించిన బాల రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని మండల టీడీపీ మైనార్టీ ఉపాధ్యక్షుడు సమీ ఉల్లాఖాన్ తెలిపారు.

## ఇక అమరావతికి తిరుగు లేదు



**కోవూరు, ఏప్రిల్3 ప్రభాతవార్త :** రాజ్యసభలో గురువారం అమరావతి బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక ఘట్టమని మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి అభివర్ణించారు. శుక్ర వారం ఆయన మాట్లాడుతూ ఇక అమరావతికి తిరుగులేదని, రాష్ట్రానికి నూతన శకం ఆరంభం అయిందన్నారు. జాతీయ స్థాయిలో అన్ని పార్టీలు ఈ బిల్లుకు ఆమోదం ఇస్తే కేవలం వైసీపీ పార్టీ మాత్రమే వ్యతిరేకించిందన్నారు. అమరావతి రైతులుచేసిన అసమానమైన త్యాగం,చూపిన విశ్వాసం, కనబరిచిన ధైర్యమే ఈ విజయం వారికే సొంతమన్నారు.

## అమరావతే మన రాజధాని - సంతోషం వ్యక్తం చేస్తున్న పొదుపు మహిళలు




కోవూరు, ఏప్రిల్3 ప్రభాతవార్త : రాజ్యసభలో గురువారం అమరావతి ముగ్గులతో అమరావతి రాజధానిని అలంకరించి స్వీట్లు పంపిణీ చేసుకుని నృత్యాలు చేసి తమ ఆనందాన్ని పలువురితో పంచుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.

## ఊరందరిది ఒక దారి.. ఉలిపి కట్టెదొకదారి : వైసీపీ తీరు ఇది



**కోవూరు, ఏప్రిల్3 ప్రభాతవార్త :** దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఇస్తే కేవలం వైసీపీ పార్టీ మాత్రమే వ్యతిరేకించిందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి దుయ్యబట్టారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఊరందరిది ఒక దారి.. ఉలిపి కట్టెదొకదారి అనే సామెత లాగా వైసీపీ తీరు ఉందన్నారు. కేంద్రంలో ప్రత్యర్థులుగా ఉన్న బీజేపీ , కాంగ్రెస్ పార్టీలతో సహా పార్లమెంట్‌లో ప్రాతినిథ్యం వహిస్తున్న అన్ని పార్టీలు అమరావతికి మద్దతు ఇస్తే వైసీపీ మాత్రం బిల్లును వ్యతిరేకించిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఈ పార్టీకి రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత లేదన్నారు. మావిగన్ పేరుతో మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి రాజధాని చేయాలని డిమాండ్ చేస్తున్న జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రతిపాదన ఎందుకు చేయలేదన్నారు. ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు గురువారం రాజ్యసభలో ఆమోదించడం జరిగిందన్నారు. దీని వలన భవిష్యత్తులో ఎవరు అధికారంలోకి వచ్చినా రాజధానిని మార్చేందుకు వీలు లేదన్నారు. ఇందుకు సహకరించిన ప్రధానమంత్రి మోడీకి, ప్రతిపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, పార్లమెంట్‌లో ఆమోదం పొందేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## కలిగిరి ప్రజల రుణం తీర్చలేనిది



**కలిగిరి,ఏప్రిల్3ప్రభాతవార్త** కలిగిరి పంచాయితీ ప్రజల రుణం తీర్చుకోలేనిదని కలిగిరఇ పంచాయితీ సర్పంచ్ రాగి దివ్య, ఉప సర్పంచ్ పాలూరి కోండా రెడ్డి తెలిపారు.కలిగి రిలోని ఆవుల రమణా రెడ్డి కళ్యాణ మం డపంలో కలిగిరి పంచాయితీ పాలకవర్గ సమా వేశం జరిగింది. పంచాయితీలకు పాలకవర్గ సమయం నేటితో ముగుస్తున్న సందర్భంగా ఈ సమావేశం నిర్వహించారు. ముందుగా కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బిజ్జం గీతా రెడ్డి గారిని ఘనంగా సన్మానిం చారు. అనంతరం జరిగిన సమావేశంలో కలిగిరి సర్పంచ్ రాగి దివ్య మాట్లాడుతూ ఏమి తెలియని తనను సర్పంచ్‌ని చేసి ఐదు సంవత్సరాల పాటు తనకు వెన్నంటి నిలిచి పంచాయితీని అభివృద్ధిలోకి తీసుకోని వచ్చేందుకు తన వెనుక వుండి నడిపించిన పాలూరి కుటుంబానికి తాను జన్మత: రుణపడి వుంటానని తెలిపారు. ఐదు సంవ త్సరాలు సర్పంచ్‌గా పనిచేసేందుకు అవకాశం కల్పించిన కలిగిరి ప్రజల రుణం తీర్చు కోలేనని తెలిపారు. ఉప సర్పంచ్ కోండా రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకం వుంచి గడిచిన పంచాయితీ ఎన్నికలలో తమను, పంచాయితీ పాలకవర్గాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించిన కలిగిరి ప్రజల రుణం తీర్చుకోలేమని అన్నారు. పంచాయితీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల సమయంలో వారికి ఇచ్చిన హామీలన్ని 90 శాతం నెరవేర్చడం జరిగిందన్నారు. పంచాయితీలో ఐదు వాటర్ ప్లాంట్‌లు, 30కి పైగా బోర్లు, అనేక సీసీ రోడ్లు, కరెంటు లేని చోట్ల సోలార్ లైట్లు, ఇంటర్‌నల్ రోడ్లు, ఇలా పంచాయితీ అభివృద్ధికి ఎనలేని పా టుపడ్డామని చెప్పారు. కరోనా సమయంలో పంచాయితీ పాలకవర్గం పంచాయితీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు అందరూ కలసి ప్రజలు ఇబ్బందులు తీర్చామన్నారు. ఇది గమనించిన కేంద్ర ప్రభు త్వం అవర్డుతో పాటు రూ. 12 లక్షల నగదును అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు పంచాయితీ కోసం ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. పంచాయితీ కార్యదర్శి రవిచంద్ర మాట్లాడుతూ కలిగిరి పం చాయితీలో చాలావరకు ఇంటి పన్నులు పెండింగ్‌లు వున్నాయని వాటిని సకా లంలో చెల్లించి పంచాయితీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. జడ్‌పీటీసి పాలురు మాల్యాద్రీ మాట్లాడుతూ ప్రజల సహకారం వుంటే అభివృద్ధిని చేయవచ్చు అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వినర్ కాటం రవీంద్రా రెడ్డి,సుద్దాల మోహన్ సుద్దాల శ్రీనివాసులు, బాపతు శ్రీనివాసుల రెడ్డి, కలిగిరి పంచాయితీ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు వున్నారు.

## పేరుకు హరి.. లోలోపల గిరి రాజకీయాల హోరు

### వర్గపోరుతో నాలుగు ముక్కలైన మండల పార్టీ





**విడవలూరు, ఏప్రిల్3 ప్రభాతవార్త :** విడవలూరు మండలంలో తెలుగుదేశం పార్టీలో అంతర్గత విభేదాలు రోజురోజుకీ మరింత ముదురుతున్నాయి. ఒకే జెండా కింద ఉన్న నాయకులు పరస్పరం ఢీకొనే పరిస్థితి నెలకొనడంతో స్థానిక రాజకీయాలు వేడెక్కాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఈ వర్గ పోరు పార్టీకి పెద్ద సవాల్‌గా మారుతోంది. మండలంలోని 15 పంచాయతీల్లో పార్టీ పరిస్థితి నాలుగు ముక్కలాట్టగా మారిపోయింది. గ్రామస్థాయిలోనే వర్గాలుగా విడిపోయిన నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు, ఫిర్యాదులు చేసుకుంటూ రాజకీయాలను రచ్చబండకు తీసుకెళ్తున్నారు. కొన్ని ప్రాం తాల్లో ఈ విభేదాలు మాటల యుద్ధాన్ని దాటి కొట్లాటల వరకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. పేరుకు అందరూ ఒకే పార్టీలో ఉన్నప్పటికీ, లోలోపల మాత్రం వర్గ రాజకీయాలు గట్టిగానే నడుస్తున్నాయి. ముఖ్యంగా ఇన్చార్జీలు, అధ్యక్షుల పెత్తనం అధికమవడంతో పాత, కొత్త నాయకుల మధ్య విభేదాలు మరింత పెరిగాయి. మండలంలో "ఎవరు పెద్ద?" అన్న పోటీ నాయకుల్లో తీవ్రంగా కనిపిస్తోంది. ఇప్పటికే అధికారంలోకి వచ్చి దాదాపు 21 నెలలు గడిచినా నాయకుల వైఖరిలో మార్పు కనిపించకపోవడం గమనార్హం. ఎమ్మెల్యే పలుమార్లు "కలిసికట్టుగా పనిచేయాలి" అని సూచించినా, స్థానిక నేతలు ఆ మాటలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాల సమయంలో కూడా నేతలు వర్గాలుగా విడిపోయి వేర్వేరుగా సన్మానాలు నిర్వహించడం పార్టీ పరిస్థితిని బహిర్గతం చేస్తోంది. ఎమ్మెల్యే కార్యక్రమాల్లోనూ నేతల ప్రవర్తన చర్చనీయాంశమైంది. సభలకు హాజరవుతున్నా, పరస్పరం మాట్లాడుకోకుండా ఎడమొహం-పెడమొహంగా ఉండటం సాధారణమైపోయిందని స్థానికులు చెబుతున్నారు. దీనితో ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకీ పెరుగుతోంది. ఇదిలా ఉండగా, నేతల మధ్య పెరుగుతున్న విభేదాలు అధికార యంత్రాంగానికీ ఇబ్బందులు కలిగిస్తున్నాయి. చిన్న చిన్న విషయాలకే ఫిర్యాదులు, ఒత్తిళ్లు పెంచుతూ అధికారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. మరోవైపు, గ్రామస్థాయి నాయకులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా, ఆమె అనుచరులు "మేము చూసుకుంటాం" అంటూ విషయాన్ని పక్కదారి మళ్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కిందిస్థాయి నేతల్లో అసహనం మరింత పెరుగుతోంది. ఎన్నికల్లో ప్రభావం? ప్రస్తుత పరిస్థితులు మారకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపికి గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకే పార్టీకి చెందిన నేతలు ఐక్యంగా పనిచేయకపోతే ప్రత్యర్థి పార్టీలకు ఇది అనుకూలంగా మారే అవకాశం ఉంది. మండలంలో టిడిపి అంతర్గత కలహాలు అదుపులోకి రాకపోతే పార్టీ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్




**నెల్లూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** నెల్లూరులోని వేదాయపాలెం కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, టీపీ గూడూరు పీఏసీఎస్ ఛైర్మన్ సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, మాగుంట రమణారెడ్డి తదితరులు. ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేసిన నాయకులు. సర్వేపల్లిలో ప్రతి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పని చేస్తున్నారని వెల్లడించారు.

## ఐఎఎస్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** స్థానిక ఐఏఎస్ పాఠశాలలో 21వ వార్షికోత్సవ వేడుకలు కరస్పాండెంట్ ఎం.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొన్నాయి. విద్యార్థులు ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యాను అభ్యసిస్తే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చునని తెలిపారు. విద్య ద్వారానే జీవితంలో విజయాలు సాధ్యమని, ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కావలి నుంచి తిరుమలకు జనసేన శ్రీనాథ్ పాదయాత్ర

### ఎమ్మెల్యే చేతుల మీదుగా టీషర్ట్ ఆవిష్కరణ



**కావలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** జనసేన అధి నేక పవన్‌కళ్యాణ్ కావలి కూటమి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి 2024 ఎన్నికల్లో విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టాలని కోరుకుంటూ కావలి జనసేన పార్టీ నాయకులు ఆలా శ్రీనాథ్ కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామికి మొక్కు కోవడం జరిగింది. మొక్కు నెరవేరిన సందర్భంగా కావలి నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ పాదయాత్ర నేటి ఉదయం కావలి ముసునూరు అంజనేయస్వామి దేవస్థానం వద్ద నుంచి ప్రారంభం అవుతున్న సందర్బంగా పాదయాత్రకు సంబంధించిన ప్రత్యేక టీషర్టులను శుక్రవారం ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి ఆవిష్కరించి అలా శ్రీనాథ్ పాదయారత విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## నడిరోడ్డులో గుంత.. ప్రమాదాలకు ఆహ్వానం -పట్టించుకోని అధికారులు



**కొడవలూరు,ఏప్రిల్ 3 ప్రభాతవార్త** మండలంలోని పద్మనాభ సత్రం సర్కిల్ వద్ద నడిరోడ్డులో ఏర్పడిన గుంత స్థానికులకు తలనొప్పిగా మారింది. ప్రధాన రహదారిగా ఉపయోగించే ఈ మార్గంలో సైడ్ కాలువ గుంత ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంత కనిపించక ద్విచక్ర వాహనదారులు పలుమార్లు ప్రమాదాలకు గురైన ఘటనలు చోటు చేసుకున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సర్కిల్ ఒకవైపు అల్లూరు మండలం, మరోవైపు విడవలూరు మండలాలకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో నిత్యం భారీగా రాకపోకలు సాగుతుంటాయి. అయినప్పటికీ ఇక్కడి సమస్యను అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పటికీ గుంతను పూడ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమని స్థానికులు విమర్శిస్తున్నారు. చిన్న గుంతగా ప్రారంభమైనది ఇప్పుడు పెద్ద ప్రమాదకర గుంతగా మారి ప్రాణాలకు ముప్పుగా మారిందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చి ప్రమాదాలను నివారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చారిత్రాత్మక నిర్ణయంపై ఏపీ ఎన్జీవోస్ హర్షం వ్యక్తం

### - అమరావతికి చట్టబద్ధత ఐదు కోట్ల ఆంధ్రుల ఆశయాలకు గెలుపు -

### బండారుపల్లి వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి సవరణలు చేస్తూ, అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా నిర్ధారిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, ఏపీ జేఏసీ ఛైర్మన్ బండారుపల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన కీలక అంశాలను ప్రస్తావించారు. మార్చి 29న రాష్ట్ర అసెంబ్లీ అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం ఒక విప్లవాత్మక అడుగు అని పేర్కొన్నారు. దానికి కొనసాగింపుగా ఏప్రిల్ 1, 2 తేదీల్లో లోక్‌సభ, రాజ్యసభల్లో వెనువెంటనే ఆమోదం లభించడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. అమరావతి అంటే కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాదు, అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం. అమరావతి అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. పేదరికం లేని నవ్యాంధ్ర నిర్మాణానికి, రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు ఇది ఒక బలమైన పునాది అని వెంకటేశ్వర్లు అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయని, ఆంధ్రప్రదేశ్ మళ్ళీ తన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని అలాగే ఉద్యో గులకు రావలసిన పెండింగ్ బకాయాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 1500 కోట్లు విడుదల చేయడం, 7000 కోట్లు బకాయలు క్రింద చెల్లింపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నందం కావడం ఈ సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలపై, రావలసిన బకాయలపై నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణకి, రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ కె ఎస్ఎస్ ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సహధ్యక్షులు ఆంజ నేయ వర్మ, కార్య నిర్వాహక కార్యదర్శి పెంచలయ్య, ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, మల్లిఖార్జున సతీష్, కరుణమ్మ, సంయుక్త కార్యదర్సులు రవికుమార్,సురేష్, వీరబ్రహ్మేశ్వరరావు, మహిళా సంయుక్త కార్యదర్శి రమ్య నెల్లూరు నగర అధ్యక్ష, కార్యదర్సులు రామకృష్ణ రెడ్డి, కృష్ణ కుమార్ వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.